http://www.agnidharanews.com

# అగ్నిధార

విశాల విప్లవ కణిక

సోమవారం 10 మార్చి 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# ఆ నలుగురు నేతలు ఎవరో తేలేది నేడే..

- ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించనున్న చంద్రబాబు!
- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల నామినేషన్ల దాఖలుకు రేపు చివరి తేదీ
- టీడీపీ ఆశావహుల్లో ఉత్కంఠ
- నేటి రాత్రికి చంద్రబాబు అభ్యర్థులను ప్రకటించే అవకాశం



ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలుకు సోమవారం (10వ తేదీ) ఆఖరు తేదీ కావడంతో ఆశావహులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఎమ్మెల్సీలు యనమల రామకృష్ణుడు, పరుచూరి అశోక్ బాబు, బీటీ నాయుడు, దువ్వారపు రామారావుల పదవీ కాలం ఈ నెల 29వ తేదీతో ముగుస్తోంది. జంగా కృష్ణమూర్తి సార్వత్రిక ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఈ ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది.

-మిగతా3లో

### తప్పు ఎక్కడ జరిగిందో నిరూపించమంటే

# ఎవరూ రావడంలేదు: సీఎం రేవంత్ రెడ్డి



- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో పద్మశాలి మహాసభ
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- కులగణనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పద్మశాలి మహాసభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, కులగణనతో బీసీలకు న్యాయం చేయాలన్నది రాహుల్ గాంధీ ఆశయం అని, తెలంగాణ వ్యాప్తంగా పకడ్బందీగా కులగణన చేశామని స్పష్టం చేశారు. కులగణన నచ్చనివారే సర్వేపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కులగణనలో తప్పు ఎక్కడ జరిగిందో నిరూపించమంటే ఎవరూ రావడంలేదని విమర్శించారు. తప్పుడు ప్రచారం చేస్తూ, బలహీన వర్గాల హక్కులను కాలరాయాలని చూస్తున్నారని ఆగ్రహం వెలిబుచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీది కీలకపాత్ర అని వెల్లడించారు. ఉద్యమం కోసం ఆయన ఎన్నో త్యాగాలు చేశారని తెలిపారు. నీడ లేని వాళ్లకు తన ఇల్లు ఇచ్చారని వివరించారు. అలాంటి మహనీయుడిని, తెలంగాణ వచ్చాక పట్టించుకోవడం లేదని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే మాజీ సీఎం వెళ్లలేదని పరోక్షంగా కేసీఆర్ పై విమర్శలు చేశారు. ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెడతామని ప్రకటించారు. తమ ప్రభుత్వంలో రైతులతో పాటు నేతన్నలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల్లోని స్త్రీలకు రెండు చీరల చొప్పు ఇస్తామని వెల్లడించారు. నేతన్నలకు రూ.1.30 కోట్ల చీరలు నేసే ఆర్డర్లు ఇస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# మహిళా దినోత్సవ సభలో రేవంత్ చెప్పినవన్నీ అబద్ధాలే: హరీశ్ రావు

### పరేడ్ గ్రౌండ్ సాక్షిగా రేవంత్ అబద్ధాలు చెప్పారన్న హరీశ్ రావు
### మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్లు ఇచ్చి ఉంటే
### శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
### సీఎం, డిప్యూటీ సీఎం గోబెల్స్ ప్రచారంలో ఆరితేరిపోయారని విమర్శలు



మహిళా దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి చెప్పినవన్నీ అబద్ధాలేనని బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్ రావు ధ్వజమెత్తారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ సాక్షిగా పచ్చి అబద్ధాలు చెప్పారని... అబద్ధానికి ప్యాంట్, షర్టు వేస్తే రేవంత్ రెడ్డిలా ఉంటుందని విమర్శించారు. మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చామన్నారని... ఆ రుణాలు ఎలా ఇచ్చారో చెప్పాలని నిలదీశారు. ఒకవేళ రూ.21 వేల కోట్ల రుణాలు నిజంగానే ఇచ్చి ఉంటే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రికి తోడు డిప్యూటీ సీఎం (మల్లు భట్టి విక్రమార్క) కూడా గోబెల్స్ ప్రచారంలో ఆరితేరారని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిందే ఇస్తూ... రూ.21 వేల వడ్డీ లేని రుణం అని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలను కాంగ్రెస్ సర్కారు మరింత మోసం చేస్తోందని, ఇచ్చే రూ.5 లక్షల వడ్డీ లేని రుణం కూడా ఇప్పటివరకు విడుదల చేయలేదని ఆరోపించారు.

# ఏప్రిల్ 11న ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం

- టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు
- నేడు ఒంటిమిట్ట క్షేత్రంలో పర్యటించిన బీఆర్ నాయుడు
- త్వరలో శ్రీరామ నవమి... కల్యాణోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష
- ఆలయ ప్రాంగణంలోని కల్యాణ వేదిక పరిశీలన



టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు నేడు వైఎస్సార్ జిల్లాలోని ఒంటిమిట్ట పుణ్యక్షేత్రంలో పర్యటించారు. ఇక్కడి కోదండ రామాలయంలోని కల్యాణ వేదికను పరిశీలించారు. త్వరలో శ్రీరామనవమి వస్తున్న నేపథ్యంలో, కల్యాణోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు స్పందిస్తూ, ఏప్రిల్ 5 నుంచి 15వ తేదీ వరకు ఒంటిమిట్ట రాముల వారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని వెల్లడించారు. ఏప్రిల్ 11న సీతారాముల కల్యాణం ఉంటుందని తెలిపారు. ఒంటిమిట్ట రాముల వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టువస్త్రాలు, ముత్యాలు, తలంబ్రాలు అందజేస్తారని వివరించారు. సీతారాముల కల్యాణోత్సవానికి వచ్చే భక్తులకు ముత్యాల తలంబ్రాలు అందజేస్తామని బీఆర్ నాయుడు వెల్లడించారు.

# ఒకే రోజున యువత పోరు...

- వైసీపీ ఆవిర్భావ వేడుకలు: పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన సజ్జల
- 'యువత పోరు'కు వైసీపీ పిలుపు
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై నిరసన
- నిరుద్యోగ భృతి హామీని నిలదీస్తూ ఆందోళన
- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పోరాటం
- 12న వైసీపీ ఆవిర్భావ వేడుకలు




రాష్ట్రంలో యువతను, నిరుద్యోగులను ప్రస్తుత ప్రభుత్వం మోసం చేస్తోందని వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. ఈ నెల 12న 'యువత పోరు' పేరుతో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అదే రోజున వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని, ప్రతి గ్రామంలో పార్టీ జెండాలను ఎగురవేయాలని సూచించారు.

-మిగతా3లో

# పోసానికి ఈ నెల 20 వరకు రిమాండ్ విధించిన విజయవాడ కోర్టు

### పోసానిపై జనసేన నేత శంకర్ ఫిర్యాదు
### విజయవాడ భవానీపురం పీఎస్ లో కేసు నమోదు
### నేడు కోర్టులో హాజరుపరిచిన పోలీసులు



నటుడు పోసాని కృష్ణమురళికి విజయవాడ కోర్టు ఈ నెల 20 వరకు రిమాండ్ విధించింది. పీటీ వారెంట్ పై పోసానిని కర్నూలు జిల్లా జైలు నుంచి విజయవాడ తీసుకువచ్చిన భవానీపురం పోలీసులు నేడు ఛీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి పోసానికి రిమాండ్ విధించారు. జనసేన నేత శంకర్ ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీస్ స్టేషన్ లో పోసానిపై కేసు నమోదైంది. ఇవాళ కోర్టులో హాజరుపరిచిన సందర్భంగా, పోసాని న్యాయమూర్తి ఎదుట తన గోడు వెళ్లబోసుకున్నారు. తనపై అక్రమంగా కేసులు పెట్టారని తెలిపారు. ఇంచుమించు ఒకే అంశంపై కేసులు పెట్టి అన్ని ప్రాంతాలు తిప్పుతున్నారని పేర్కొన్నారు. తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని న్యాయమూర్తికి వివరించారు. కాగా, రిమాండ్ విధించిన నేపథ్యంలో, పోసానిని మళ్లీ కర్నూలు జిల్లా జైలుకు తరలించనున్నారు.

# తెలంగాణ మహిళా కమిషన్‌ను ఆశ్రయించిన గాయని కల్పన

### సోషల్ మీడియాలో తనపై జరుగుతోన్న అసత్య ప్రచారాన్ని ఆపాలని కోరిన కల్పన
### తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
### బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మహిళా కమిషన్ హామీ



సామాజిక మాధ్యమాలలో తనపై అసత్య ప్రచారం జరుగుతోందని, వాస్త వాలు తెలుసు కోకుండా పోస్టులు పెట్టడం నిరోధిం చాలని గాయని కల్పన తెలంగాణ మహిళా కమిష న్‌ను ఆశ్రయించారు. సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని ఆపాలని ఆమె కోరారు. గాయని కల్పన ఇటీవల నిద్రమాత్రలను అధిక మోతాదులో తీసుకోవడం వల్ల అపస్మారక స్థితిలోకి వెళ్లారు. అయితే ఆమె భర్త, కూతురు కారణంగానే ఆత్మహత్యాయత్నం చేసిందని ప్రచారం జరిగింది. సోషల్ మీడియా, కొన్ని యూట్యూబ్ ఛానళ్ల వేదికగా కల్పన ఆరోగ్యంపై వివిధ రకాలుగా కథనాలు వస్తున్నాయి. ఆమె ఆత్మహత్యాయత్నం చేశారంటూ వార్తలు రావడంతో ఆమె మహిళా కమిషన్‌ను ఆశ్రయించారు. తనపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె మహిళా కమిషన్‌ను కోరారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మహిళా కమిషన్ చైర్మన్ హామీ ఇచ్చారు. మహిళలపై అసభ్యకర పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. ఇష్టానుసారంగా పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు వివాదం తెచ్చిన తంటా..

- వైసీపీ కార్యకర్తలపై టీడీపీ నాయకుల దాడి
- ఏడుగురికి తీవ్రగాయాలు ఒకరి పరిస్థితి విషమం
- పైగా కులంపేరుతో దూషణ
- తాలూకా పోలీసుల కేసునమోదు

మదనపల్లె, మార్చి 9: మదనపల్లె మండలం వలసపల్లె పంచాయతీ బొగ్గిటివారిపల్లెలో ఆదివారం అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు వివాదం చోటుచేసుకుంది. కాగా టీడీపీ నాయకులు ఆగ్రహావేశాలతో వైసీపీ కార్యకర్తలపై మూకుమ్మడిగా దాడిచేశారు. ఇందులో ఏడుగురు దళితులు తీవ్రంగా గాయపడగా, అందులో ఒకరి పరిస్థితి విషమంగా మారింది. ఈనేపథ్యంలో బొగ్గిటివారిపల్లెకు చెందిన దళితులు వైసీపీ కార్యకర్తలుగా కొనసాగుతున్నారు. అయితే గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈక్రమంలో ఊరి ఎదుట ఉన్న ప్రభుత్వ స్థలంలో నిర్మాణ పనులు చేపట్టారు. ఇందులోభాగంగా ఆదివారం పనులు చేస్తుండగా అదే ఊరికి చెందిన టీడీపీ నాయకులు అడ్డుకున్నారు. ఆ స్థలంలో విగ్రహ ఏర్పాటు చేయకూడదని అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. ఈ



దాడిలో గ్రామానికి చెందిన వెంకటస్వామి(45), నారాయణ(50), రజిత(26), రత్నమ్మ(40), కృష్ణవేణి(35), గౌరమ్మ(50), సులోచన(40)లు తీవ్రంగా గాయపడ్డారు. కాగా క్షతగాత్రులను మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం అందించారు. ఇందులో వెంకటస్వామి పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు చెప్పారు. అయితే టీడీపీ నాయకులు మూకుమ్మడిగా దాడి చేయడంతో పాటు కులంపేరుతో దూషించారని క్షతగాత్రులు ఆరోపించారు. ప్రభుత్వ స్థలంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుంటే అభ్యంతరం వ్యక్తం చేస్తూ దాడులకు



పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వివాదం కొద్దిరోజులుగా జరుగుతున్నా ఎవరూ పట్టించుకోలేదని వాపోయారు. దీంతో టీడీపీ నాయకులు రెచ్చిపోయి తమపై దాడులకు పాల్పడ్డారని వివరించారు. ముఖ్యంగా గ్రామానికి చెందిన లక్ష్మయ్య, వెంకటేష్, హరి, శ్రీనివాసులు, బాలకృష్ణ, ప్రసాద్, రాజమ్మ, నరసమ్మ, ఆదినారాయణ, దేవమ్మ, శాంతమ్మ, శ్రీరాములు దాడి చేసినట్లు బాధితులు చెబుతున్నారు. ఈ మేరకు కేసుదర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా పోలీసులు చెప్పారు.

# గూడూరు పట్టణంలో ఘనంగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు,









గూడూరు, మార్చి 9: గూడూరు పట్టణంలో భారతీయ జనతా పార్టీ గూడూరు పట్టణ ఉపాధ్యక్షులు నీలి ధనుంజయ ఆధ్వర్యంలో ఘనంగా సన్నారెడ్డి దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక రాణిపేట నందు భారీ కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టి టపాకాయలు కాల్చడం జరిగింది ఈ సందర్భ%శీ% మాట్లాడుతూ ధనుంజయ గారు మాట్లాడుతూ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు గూడూరు పట్టణంలో నిర్వహిస్తున్నామని యువ నాయకుడు యువ నేత ప్రజలలో నిత్యముండే ప్రజా నేత సన్నారెడ్డి దయాకర్ రెడ్డి ని ఆయన తెలిపారు మరియు బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి చిన్నతనం నుండి ఆర్ఎస్ఎస్ లో మరియు ఏబీవీపీలో విద్యార్థి నాయకుడిగా భారతీయ జనతా యువమోర్చాలో యువ నాయకుడిగా తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడిగా మరియు ప్రస్తుతం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యత వ్యవహరిస్తున్నారని వారు మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని ఆయన కోరారు మరియు జిల్లా ఉపాధ్యక్షులు బైరప్ప మాట్లాడుతూ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి ఉద్యమ నేతగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల పక్షాన నిలిచే నాయకుడు దయాకర్ రెడ్డిని ఆయన తెలిపారు , మరియు కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు గాలి ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంతో ప్రజా క్షేత్రంలో ముందుకు వెళ్లాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరేంద్ర, ప్రవీణ్ రెడ్డి , పెంచలయ్య బాలమణి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ , వివిధ మోర్చాల నాయకులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గూడూరు వన్ టవున్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఆరుందతీయ వాడ లో పోలీసులు కార్డెన్ సెర్చ్,



**సుమారు 130 ఇళ్ళ లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు,**
**ఎటువంటి ధ్రువ పత్రాలు లేని 13 బైక్ లు స్వాదీనం.**
**అనుక్షణం పోలీసు నిఘా కొనసాగుతుంది,చట్టాలను అతిక్రమించవద్దు శిక్షలకు గురికావద్దు అంటున్న పోలీసులు,**
**నేరాలకు దూరంగా వుండండి,**
**సంతోషంగా జీవించండి అంటున్న పోలీసులు,**
**కార్డన్ సెర్చ్ లో పాల్గొన్న గూడూరు వన్ టవున్ సిఐ శేఖర్ బాబు, ఒన్ టవున్ ఎస్సై తిరుపతయ్య,వెంకయ్య,2 టవున్ ఎస్సై మరియు పోలీసు సిబ్బంది.**

గూడూరు, మార్చి 9 : నేర నియంత్రణ లో భాగంగా తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలు మేరకు గూడూరు డి యస్ పి గీతా కుమారి సూచనల తో తిరుపతి జిల్లా గూడూరు పట్టణం ఒన్ టవున్ పోలీసు స్టేషన్ పరిది లోని ఆరుందతీయ వాడ లో వన్ టవున్ సిఐ శేఖర్ బాబు ఆద్వర్యం లో ఒన్ టవున్ ఎస్సై లు తిరుపతయ్య, వెంకయ్య,2 టవున్ ఎస్సై మరియు పోలీసు సిబ్బంది తెల్లవారు ఝామున కార్డెన్ సెర్చ్ నిర్వహించారు,ఈ కార్డెన్ సెర్చ్ లో సుమారు 130 ఇళ్ళ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కొందరి వద్ద ఎటువంటి ధ్రువ పత్రాలు లేని 13 బైక్ లును గుర్తించి వాటిని స్వాదీనం చేసుకున్నారు ...మత్తు పదార్థాలు వాడడం,రవాణా చేయడం,కలిగి వుండడం నేరమని,ఇదే సమయంలో నేర ప్రవృత్తి తో జీవితాలు నాశనం చేసుకోవద్దని,సమాజంలో శాంతి యుతంగా జీవించాలని చట్టాలను ఎవరైనా అతిక్రమించితే కఠినంగా శిక్షలు వుంటాయని పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తూ వుంటారని పోలీసులు తెలియచేసారు ...



# పేదలకు అన్నదానం,







గూడూరు, మార్చి 9, తిరుపతి జిల్లా, గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమం నందు శ్రీ శ్రీ శ్రీ వెంకయ్యస్వామి పీఠం గాలిపాలెం,మెడనూరు సురేష్ రెడ్డి మరియు ఆయన సతీమణి శాంతి సహాయ సహకారాలతో మంచి రుచికరమైన భోజన అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గూడూరు డిఎస్పి గీతకుమారి పాల్గొని వృద్ధులకు భోజనం అందజేశారు. సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డిఎస్పి గీతాకుమారి ని ఆహ్వానించడం జరిగిందని తెలియజేశారు. అనంతరం డిఎస్పీని నిర్వాహకురాలు కళ్యాణినీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరీ కాటూరి శ్రీనివాసులు, కె ఆర్ ఎం, పిల్లిళ్ల శ్రీనివాసులు, గోల్డ్ షాప్ మల్లికార్జున, పోతిరెడ్డి పెంచలయ్య,తుపిలి యశ్వంత్ డిష్ నాగరాజు , సంచి మునిప్రసాద్, నాగేంద్ర ,విజయ్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కంటివైద్య శిబిరానికి స్పందన..



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం చైర్మన్ కె. గౌరీ శంకర్

నిజాంపట్నం:- మార్చి 9. - శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని వారి సహకారంతో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిజాంపట్నం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు.ఈ వైద్య శిబిరానికి నిజాంపట్నం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ కొల్లిపర బాబ్జి ప్రారంభించారు.ఈ వైద్య శిబిరానికి శంకర హాస్పిటల్ నుండి డాక్టర్ మేఘన ,ఇన్చార్జినాగబాబు.మరియు సిబ్బంది పాల్గొన్నారు.ఈ వైద్య శిబిరానికి 138 ఓపి రాగా 82 మంది శస్త్ర చికిత్సకు అనుమతి పొందడం జరిగింది. వారిలో 30 మందిని ఈ రోజే వారి బస్సులో హాస్పటల్ కు తీసుకొని వెళ్లారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం చైర్మన్ కే. గౌరీశంకర్, జాయింట్ సెక్రెటరీ వారి కుమారుడు డబ్బుకుటి సాయి తేజ, మెంబర్ కొల్లిపర శ్రీనివాసరావు, టి రవి, కే గోపి, బాజీ, నాగబాబు మొదలగువారు పాల్గొనడం జరిగింది. ఈ కంటి వైద్య శిబిరాన్ని నిజాంపట్నం
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వారు నిర్వహించడం జరిగింది...

# శ్రీవిద్యానికేతన్ కోచింగ్ సెంటర్లో సరస్వతి పూజ మహోత్సవం,



మనుబోలు, మార్చి 9, : మనుబోలు లోని శ్రీ విద్యానికేతన్ కోచింగ్ సెంటర్లో ఆదివారం సరస్వతి పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సంగమేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు సాయి కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.తీర్ధ ప్రసాదాలు అందజేశారు. విద్యానికేతన్ పూర్వ విద్యార్థులు విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. వారికి కరస్పాండెంట్ జగదీష్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైఎస్ఆర్సీపీ ఇంటలెక్చువల్ ఫోరం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా,ఎస్.వి.సుబ్రహ్మణ్యం రెడ్డి.





గూడూరు, మార్చి 9 వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం వైఎస్ఆర్సీపీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గూడూరు నియోజకవర్గం కు చెందిన ఎస్.వి. సుబ్రమణ్యం రెడ్డి నియమితులయ్యారు.దివంగత ముఖ్యమంత్రి , మహానేత వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచి సుబ్రమణ్యం రెడ్డి వైఎస్ కుటుంబం వీరాభిమానిగా విధేయుడిగా ఉన్నారు.సుబ్రహ్మణ్యం రెడ్డి పలు టీవిలలో జరిగే రాజకీయ చర్చలలో పాల్గొంటూ తనదైన రాజకీయ విశ్లేషణలతో వై ఎస్ ఆర్ సీపీ గొంతుకను వినిపిస్తున్నారు. పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. తన మేధస్సు ను అందిస్తూ వైకాపా పటిష్టత కు కృషి చేస్తున్నారు.ఆయన సేవలను గుర్తించిన పార్టీ రాష్ట్ర స్థాయిలో ఉన్నత పదవిలో నియామకం కల్పించింది. ఈ సందర్బంగా సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ తనను రాష్ట్ర కమిటీలో నియమించి పార్టీ సేవకు అవకాశం కల్పించిన తమ ప్రియతమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వర్యులు, వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి కిమరియువైఎస్ఆర్సీపీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఈ. ఈశ్వర ప్రసాద రెడ్డి కు, నెల్లూరు జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కాకాని గోవర్ధన్ రెడ్డి కి,గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి, ఎమ్మెల్సీ మెరుగ మురళీధర్ కి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి కి సుబ్రహ్మణ్యం రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

## డయల్ యువర్ కమిషనర్ మరియు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



తిరుపతి, మార్చి 09, : డయల్ యువర్ కమిషనర్ మరియు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మార్చి 10 వ తేది సోమవారం ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం అదేవిధంగా అర్జీలు, పిర్యాదులు ఇచ్చే వారి కోసం ఉదయం 10:30 నుండి "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం జరుగుతుందన్నారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరవధిక నిరసన దీక్ష లు



పోతంగల్9: పోతంగల్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా మండల ఎమ్మార్పీఎస్ శాఖ ఆధ్వర్యంలో, నిరవధిక దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయక కార్యదర్శి సోంపూర్ పోచీరం మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు అయ్యేంతవరకు, అన్ని రకాల ఉద్యోగ పరీక్షల ఫలితాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఎస్సీ వర్గీకరణ, ఏ బి సి డి , వర్గీకరణను అమలు చేసి మాదిగ బిడ్డల భావితరాల భవిష్యత్తుకు బాటలు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, ఎర్రోళ్ల యాదవ్ రావు, %మీరా%. మండల కన్వీనర్ నక్కే వార్ సాయిలు,ఉపాధ్యక్షుడు కర్రల సాయిలు, ప్రధాన కార్యదర్శి మేత్రి సంగయ్య, సహాయ కార్యదర్శి మేత్రి. లాలయ్య, కార్యదర్శి జెండా వెంకటి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బండారి బాలయ్య, గంగారం, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు..

# స్థానికుల అప్రమత్తతతో తప్పిన రైలు ప్రమాదం,

### ఆకతాయి పనిగా భావించి ఆగనీ రైళ్లు,







గూడరు, మార్చి 9, గూడూరు పట్టణంలోని ఆడవయ్య కాలని వద్ద ఆదివారం ఉదయం స్థానికుల అప్రమత్తత తో పెను ప్రమాదం తప్పింది.స్థానికులు,ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.గూడూరు అడవయ్య కాలని వద్ద సౌత్ సెంట్రల్ రైల్వే,గుంతకల్ రైల్వే సరిహద్దు ప్రాంతం ఉంది.విజయవాడ డివిజన్ చిట్టచివరి ప్రాంతం కలిగిన రైలు పట్టా ఒకటి విరిగి ప్రమాదకారంగా ఉండటాన్ని స్థానికులు గమనించారు.ఉదయాన్నే మేకలు తొలుకువెళ్లె క్రమంలో రైలు పట్టా రెండుగా విరిగి ఉండటాన్ని స్థానికులు చితూ,సింహాచలం,కావేరి,సునీల్ లు గమనించారు.అదే సమయంలో అటుగా ప్రయాణించే కేరళ ఎక్స్ ప్రెస్ ను ఆపే ప్రయత్నం చేసారు.ఆ రైలు చిన్నగా సంఘటన స్థలిని దాటుకు వెళ్లింది.అంతరం గూడ్స్ రైలు రావడంతో దానిని తమవద్ద ఉన్న దుస్తులు గాలిలోకి విసురుతూ ఆపే ప్రయత్నం చేశారు.ఆకతాయి పనిగా భావించి రైలు లోకో పైలట్ రైలు ను విరిగిన పట్టా పై నుంచే పంపిస్తూ ముందుకు సాగాడు.చివరగా హౌరా నుండి బెంగుళూరు వెళుతున్న హౌరా ఎక్స్ ప్రెస్ రైలు ముందు నిలబడి చేతిలో ఉన్న ఎరుపు రంగు గుడ్డలు,తెల్ల బట్టలను గాలిలలో కు ఉపుతూ రైలును నిలిపివేశారు.లోకో పైలట్ రైలు దిగి చూసి రైలు పట్టా విరిగి ఉన్నట్లు గుర్తించి రైల్వే అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది.హుటా హుటిన అక్కడకు చేరుకున్న రైల్వే సిబ్బంది యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి పట్టాను బాగుచేసి రైళ్ళ రాకపోకలు పునరుద్ధరించారు.

## లీజు లైసెన్స్ హక్కులకు వేలంపాట.



చెరుకుపల్లి మార్చి 9 బాపట్ల జిల్లా పిట్టలవాని పాలెం మండలం చందోలు గ్రామంలో బగలాముఖి అమ్మవారి దేవస్థానం లో ఈనెల 11వ తారీఖు మంగళవారం ఉదయం 11 గంటలకు అమ్మవారి దేవస్థానం ఆవరణలో ఈక్రింద తెలుపబడిన లీజు లైసెన్స్ హక్కుల కొరకు బహిరంగ వేలం పాట జరుగును 1)ఆలయంలో లైటింగ్ డెకరేషన్ కొరకు, 2)వంట పాత్రలు సామాన్లు సప్లై చేయుట కొరకు 3)శ్రీ అమ్మవారికి భక్తుల సమర్పించు చీరలు సేకరించుకొను హక్కులకు బహిరంగ వేలం పాట జరుగును. ఆసక్తి కలవారు 10వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనవచ్చునని, పాట దారులు సంవత్సరం పాట మొత్తం ముందుగానే చెల్లించాలని ఇతర వివరాలకు దేవస్థానం కార్యాలయం నందు సంప్రదించవచ్చునని కార్య నిర్వహణ అధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియపరిచారు.

## లారీ-స్కూటర్ డీకొని ఒకరికి తీవ్ర గాయాలు...



చిట్టమూరు మార్చి 9 : చిట్టమూరు మండలం అరవపాలెం ఉన్నత పాఠశాల సమీపంలో లారీ, స్కూటర్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయా లైన సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు కొత్తగుంట నుండి నాయుడుపేట వైపు వెళ్తున్న లారీని ఎదురుగా వస్తున్న స్కూటర్ ఢీకొనడంతో స్కూటరిస్టుకు తలపై తీవ్ర గాయమై రక్తస్రావమైంది. అపస్మారకస్థితిలోకి వెళ్లడంతో 108 సాయంతో నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మండలం లోని ఎల్లసిరిలో అమ్మమ్మ ఇంటి వద్దకు వచ్చి స్వగ్రామైన వాకాడు గొల్లపాలెంకు స్కూటర్ పై వెళుతున్న క్రమంలో అరవపాలెం ఉన్నత పాఠశాల వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. వారం రోజుల వ్యవధిలో ట్రాక్టర్ ను ఢీకొన్న స్కూటరిస్టు ఒకరు మృతి చెందగా,కారు,స్కూటర్ ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా ఆది వారం మరోమారు లారీ,స్కూటర్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన ఆందోళన కలిగిస్తోంది.ఈ రహదారి వెంబడి ఇదే ప్రాంతంలో వరుస ప్రమాదాలు చోటుచేసు కుంటుండడం వాహనదారులను కలవర పెడుతోంది.ఈ రహదారి వెంబడి అతివేగంగా నడపడం, నియమాలు పాటించకపోవడం, మద్యం మత్తులో వాహనదారులు విచ్చల విడి ప్రయాణాలు కొనసాగిస్తుండడం,యువకులు పలువురు రాష్ డ్రైవింగ్ కు పాల్పడుతుండడం తరచూ చర్చనీయాశం కాగా, నియంత్రించాలని స్థానికులు పలువురు కోరుతున్నారు.

## వైసిపి రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శిగా కురుగొండ్ల. ధనలక్ష్మి

**తనపై నమ్మకంతో వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శిగా నియమించిన పార్టీ అధిష్టానానికి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి. నియోజకవర్గ వైసీపీ నాయకులకు కృతజ్ఞతలు నాయుడుపేట ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి.**



నాయుడుపేట.: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శిగా నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి నియమితులయ్యారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం కురుగొండ ధనలక్ష్మిని వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శిగా నియమిస్తూ ప్రకటన విడుదల చేసింది.ఈ సందర్భంగా కురుగొండ ధనలక్ష్మి మాట్లాడుతూ తనపై నమ్మకంతో వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శిగా నియమించిన పార్టీ అధిష్టానానికి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య,వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి లతోపాటు నియోజకవర్గ వైసీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను పెంచేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. వైసిపి రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శిగా కురుగొండ ధనలక్ష్మి నియమితులైన సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆ నలుగురు నేతలు ఎవరో తేలేది నేడే ..

-మొదటి పేజి తరువాయి



ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక స్థానాన్ని మిత్రపక్షమైన జనసేనకు టీడీపీ కేటాయించింది. ఈ క్రమంలో ఆ పార్టీ తరపున కొణిదెల నాగబాబు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. మిగతా నాలుగు స్థానాల కోసం టీడీపీ ఆశావహుల్లో తీవ్ర పోటీ నెలకొంది. సార్వత్రిక ఎన్నికల్లో పొత్తులో భాగంగా జనసేన, బీజేపీకి సీట్లు త్యాగం చేసిన నేతలతో పాటు, సీనియర్ నేతలు, పోటీ చేసి ఓడిపోయిన వారు ఈ పోటీలో ముందున్నారు. నామినేషన్ దాఖలుకు మరో 48 గంటలు మాత్రమే మిగిలి ఉండటంతో ఆశావహులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే పార్టీ అధినేత చంద్రబాబు, యువనేత నారా లోకేశ్‌ను ఆశావహులు కలిసి తమకు అవకాశం కల్పించాలని విన్నవించుకున్నారు.ప్రస్తుతం ఆశావహుల్లో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, వంగవీటి రాధా, పిఠాపురం నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ కోసం సీటు త్యాగం చేసిన మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, కొమ్మాలపాటి రవిచంద్ర, మాజీ మంత్రి కేఎస్ జవహర్, బుద్దా వెంకన్న, వైసీపీ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసి టీడీపీలో చేరిన మాజీ మంత్రి మోపిదేవి వెంకట రమణ, పీతల సుజాత, కేఈ ప్రభాకర్, ఏరాసు ప్రతాప్ రెడ్డి, రెడ్డి సుబ్రమణ్యం, మల్లెల లింగారెడ్డి, తిప్పేస్వామి, ప్రభాకర్ చౌదరి, పరసా రత్నం, ఏఎస్ రామకృష్ణ, మంతెన సత్యనారాయణరాజు, రుద్రరాజు పద్మరాజు, మహ్మద్ నజీర్, షేక్ నాగుల్ మీరా ఉన్నారు. నెలాఖరుతో పదవీ కాలం ముగియనున్న అశోక్ బాబు, బీటీ నాయుడు, దువ్వారపు రామారావులు కూడా తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.ప్రస్తుతం ఉన్న నాలుగు సీట్లలో రెండు బీసీలకు, ఒకటి ఓసీ, మరొకటి ఎస్సీ లేదా మైనార్టీలకు కేటాయించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఓసీల్లో మాజీ మంత్రి దేవినేని ఉమా, వంగవీటి రాధా, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. జనసేన నుంచి నాగబాబుకి సీటు ఇచ్చినందున సామాజిక సమీకరణల నేపథ్యంలో ఆ ప్రభావం వంగవీటి రాధాపై పడుతుందని, అందువల్ల ఈసారి ఆయనకు అవకాశాలు తక్కువేనని పార్టీ నేతలు విశ్లేషిస్తున్నారు. ఇక బీసీల్లో మోపిదేవి వెంకట రమణ, బీదా రవిచంద్ర, బుద్దా వెంకన్నల్లో ఒకరికి అవకాశం లభించవచ్చని అంటున్నారు.ఇక ఎస్సీ మహిళా కోటా కింద మాజీ మంత్రి పీతల సుజాతకు, మైనార్టీ కోటాలో అయితే మహ్మద్ నజీర్‌కు అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆశావహుల్లో విజేతలు ఎవరు అనేది ఈ రోజు (ఆదివారం) సాయంత్రానికి లేదా రాత్రికి తేలే అవకాశం ఉంది. చంద్రబాబు ఈ రోజు ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం ఉండటంతో అశావహులు అమరావతిలోనే తిష్ట వేశారు. కొందరైతే తమ అభ్యర్థిత్వం దాదాపు ఖరారైనట్లే భావిస్తూ నామినేషన్ పత్రాలు, అఫిడవిట్లు సిద్ధం చేసుకుని అధినేత గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురుచూస్తున్నారు.

## ఒకే రోజున యువత పోరు...

-మొదటి పేజి తరువాయి

తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో సజ్జల రామకృష్ణారెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో యువకులు, నిరుద్యోగులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం సకాలంలో విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. సుమారు రూ.3,900 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉంటే, బడ్జెట్‌లో కేవలం రూ.2,600 కోట్లు మాత్రమే కేటాయించడం దారుణమని విమర్శించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులను చదువుకు దూరం చేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. ఐదు త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో పెట్టడం అమానుషమని అన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించారని, వాటిలో ఐదు కాలేజీల నిర్మాణం పూర్తయి తరగతులు కూడా ప్రారంభమయ్యాయని సజ్జల గుర్తు చేశారు. మిగిలిన వాటి నిర్మాణ పనులు పూర్తి చేసి తరగతులు ప్రారంభించాల్సి ఉండగా, వాటిని కూడా ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆయన విమర్శించారు.ప్రధాన ప్రతిపక్షంగా వైసీపీ యువతకు, విద్యార్థులకు అండగా నిలబడి ప్రభుత్వ విధానాలపై పోరాడుతుందని సజ్జల స్పష్టం చేశారు. ఈ 'యువత పోరు' కార్యక్రమంలో విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలతో కలిసి శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట విద్యార్థులు, నిరుద్యోగులతో కలిసి వైసీపీ శ్రేణులు ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించి, కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేయాలని సూచించారు.ఈ నెల 12న వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఉత్సాహంగా జరుపుకోవాలని, ప్రజల్లో పార్టీకి ఉన్న బలాన్ని చాటుకోవాలని సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

# సంపాదకీయం

## పునర్విభజనపై పునరాలోచన

భారత దేశం అనేక సంస్కృతులు, భాషలు, మతాలు కలిపిన మిశ్రమ దేశం. 'భారత దేశం అంతా ఒక్కటిగా ఉంటుంది' అనే భావన ప్రాచీన కాలం నుంచీ కొనసాగుతున్నది. మన దేశం గొప్పదని, కశ్మీర్ టూ కన్యాకుమారి (ఉత్తరాన్నించి దక్షిణం వరకు) ప్రతి భారతీయుడు ఒక్కటిగా ఉంటారని గర్వంగా చెప్పుకుంటాడు. భరతమాత ముద్దు బిడ్డలమని ప్రతి ఒక్కరూ గౌరవంగా భావిస్తారు. ఇది భారతదేశంలోని అంతర రాష్ట్ర అనుబంధాన్ని, సామరస్యాన్ని చాటుతుంది. కానీ రాజకీయాలు ఈ అందమైన భావనకు ప్రతికూలంగా మారుతున్నాయా? అని చర్చ జరుగుతోంది. భారత్‌లో ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య క్రమంగా పెరిగిపోతున్న వివక్ష, రాజకీయ వర్గాల మధ్య అసమానతలు, సామాజిక శక్తి సామరస్యాన్ని భంగం చేయడంలో ఎంతగానో పాత్ర పోషిస్తున్నాయి. 8 దశాబ్దాల స్వాతంత్ర్య పోరాటం తర్వాత, ఎక్కువ మంది ఉత్తరాదివారు ప్రధాని పదవిని ఎప్పటికప్పుడు ఆక్రమించుకున్నారు. కానీ దక్షిణాది ప్రాంతం నుండి మాత్రం పివి నరసింహారావు, దేవెగౌడ వంటి ఇద్దరు ప్రధానులు మాత్రమే వచ్చిన సంగతి మనకు తెలుసు. భవిష్యత్తులో దేశ వ్యాప్తంగా డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టబోతున్నారు. ఈ ప్రక్రియ 2026లో అమలవుతుంది. ఇందులో పార్లమెంట్ సీట్ల సంఖ్య పెరిగిపోతుంది. అయితే, ఈ సీట్లు పెరిగేటప్పుడు దక్షిణాదికి తీరని అన్యాయం జరిగే అవకాశం ఉందని మేధావులు, ప్రజాస్వామ్యప్రియులు భావిస్తున్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ జనాభా ప్రాతిపదికన చేపట్టబడుతోంది. దీనితో దక్షిణాది రాష్ట్రాలకు కొత్త ఎంపి సీట్లు సాధించడంలో కఠినతరం అవుతుందని చెప్పబడుతోంది. డీలిమిటేషన్ ప్రక్రియలో కొత్త ఎంపి సీట్లు జనాభా ప్రాతిపదికన కేటాయించబడతాయి. దక్షిణాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించడంలో ముందంజలో ఉన్నాయి. వీటిలో మౌలిక విధానాలు, విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి రంగాలలో అధిక మెరుగుదలతో, ఉత్తరాది రాష్ట్రాల కంటే ఎంతో ముందుంది. కానీ, ఈ డీలిమిటేషన్ ప్రక్రియ ఆధారంగా, దక్షిణాది రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు లభించకపోవడం, అదే సమయంలో ఉత్తరాది రాష్ట్రాలలో సీట్లు పెరిగిపోవడం ప్రతికూలతలను సృష్టిస్తుంది. ప్రస్తుత డీలిమిటేషన్ ప్రక్రియ జనాభా ఆధారంగా పార్లమెంట్ సీట్ల కేటాయింపును తిరిగి ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రక్రియను ముందే అంచనా వేసి, రెండు సంవత్సరాల క్రితం బిజెపి పాలకులు పార్లమెంట్ కొత్తభవనం నిర్మాణం ప్రారంభించారు. ఇందులో మొత్తం 888 సీట్ల పరిమాణం తో కొత్త భవనం నిర్మాణం చేపడుతూ పార్టీ తమ రాజకీయ లౌక్యాన్ని ప్రదర్శించడంలో పాల్గొన్నారని భావిస్తున్నారు. ఇది పలు ప్రశ్నల్ని కలిగిస్తోంది. డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత పార్లమెంట్‌లో మొత్తం 547 సీట్ల స్థానంలో 846 సీట్లు ఉండవచ్చని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రక్రియలో ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయించడం జాతీయ రాజకీయ వ్యవస్థలో కాంట్రవర్సీని కలిగిస్తోంది. ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలు భారీ సంఖ్య లో సీట్లు పొందబోతున్నాయి. ఉదాహరణకు ఉత్తరప్రదేశుకు 80 నుంచి 122 సీట్లు, బీహార్‌కు 40 నుంచి 70 సీట్లు పెరిగే అవకాశం ఉంది. ఇక, దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల పెరుగుదల చాలా తక్కువగా ఉంటుందని అంచనా. తెలంగాణకు 17 -20, ఆంధ్రప్రదేశుకు 25 -28, తమిళనాడుకు 39- 41, కేరళకు 20- 19 సీట్లు తగ్గే అవకాశం ఉంది. ఈ పరిణామంలో, ఉత్తరాది రాష్ట్రాల ప్రభావం పెరిగిపోతుండగా, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగడం మొదలవుతుంది. ఈ పరిస్థితి ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన రాజకీయ శక్తిని పెంచి, దక్షిణాది రాష్ట్రాల శక్తిని బలహీనపరుస్తుంది. ఇది శాశ్వతంగా ఉత్తరాది ఆధిపత్యాన్ని నెలకొల్పే ప్రమాదాన్ని కలిగిస్తోంది. ప్రజాస్వామ్యవాదులు ఈ పరిణామాన్ని అంగీకరించలేక పోతున్నారు. దీనిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. 1972లో ఇందిరా గాంధీ ప్రభుత్వంలో డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమయ్యే ముందు, దీనిని వాయిదా వేసింది. ఆమె భావన ప్రకారం, జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. ఇక్కడ జనాభా నియంత్రణకు కీలకమైన నిర్ణయాలు తీసుకున్న కొన్ని రాష్ట్రాలు అభివృద్ధిలో ముందంజలో ఉండటంతో, ఈ విధానం అమలుచేస్తే వారి గాయాలు మరింత పెరిగిపోతాయని ఆమె అంగీకరించారు. 2001లో ప్రధానిగా ఉన్న అటల్ బిహారి వాజ్‌పేయీ కూడా దీనికి ఇలాగే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆయన కూడా ఈ డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేసేందుకు ప్రయత్నించారు. ఆయన అభిప్రాయ ప్రకారం, దక్షిణాది రాష్ట్రాలు అనేక రంగాలలో అభివృద్ధిని సాధించడంతో, డీలిమిటేషన్ ప్రక్రియను వారి ఆర్థిక, సామాజిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్యాయం చేయకుండా నిర్వహించాల్సిన అవసరం ఉంది. 2026లో జరగబోయే డీలిమిటేషన్ ప్రక్రియ ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయించడం, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయడం అనేది పెద్ద చర్చకు దారితీస్తుంది. ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలకు సీట్లు పెరిగితే వారి రాజకీయశక్తి పెరుగుతుంది. కానీ దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గడంతో వారి ప్రభావం తగ్గిపోతుంది. ప్రజాస్వామ్యవాదులు ఈ ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇది దక్షిణాది రాష్ట్రాలను బలహీనపరిచి, ఉత్తరాది రాష్ట్రాలకు మాత్రమే అధిక శక్తి ఇవ్వడం వల్ల రాజకీయ సమతుల్యతకు ముప్పు అని అంటున్నారు. తమిళనాడుకు సీట్లు తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా డీలిమిటేషన్ ద్వారా ఒక్క సీటు కూడా తగ్గబోదని చెప్పారు. కానీ, జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ అమలు చేస్తే తమిళనాడుకు మరింత సీట్లు తగ్గే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తమవుతోందిడీలిమిటేషన్ ప్రక్రియ ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయిస్తే, ఉత్తరాది ప్రాంతం దక్షిణాది మీద శాశ్వత ఆధిపత్యం ఏర్పడుతుందని ప్రజాస్వామ్యవాదులు హెచ్చరిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాల ఓట్లు, సీట్లు పెరిగితే, దక్షిణాది రాష్ట్రాల ప్రభావం తగ్గి, దేశం ఏకపక్షంగా ఒకే పార్టీ ఆధీనంలో ఉండేలా మారవచ్చని విశ్లేషిస్తున్నారు. కొంత మంది బిజెపి హిందీ బెల్ట్‌లో పట్టు పెంచుకుంటుందని కూడా అభిప్రాయపడుతున్నారు. జనాభా ఆధారంగా జరిగిన డీలిమిటేషన్, బిజెపికి లాభం చేకూర్చే అవకాశం కల్పిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయింపుతో బిజెపి ఒకే పార్టీగా ఉత్తరాది రాష్ట్రాల్లో అధిక శక్తిని పొందవచ్చు. దీని వల్ల దక్షిణాది రాష్ట్రాలను నియంత్రించడం సులభమవుతుంది. ఇది భారతదేశ రాజకీయ వ్యవస్థలో పెద్ద మార్పును సూచిస్తుంది. ఈ డీలిమిటేషన్ ప్రక్రియ దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తే, వాటి రాజకీయ శక్తి తగ్గిపోతుంది. దక్షిణాది రాష్ట్రాలు ఈ విషయంలో తీవ్ర పోరాటం చేయాలి, ప్రజల్లో చైతన్యం పెరిగి, సమర్థవంతమైన ప్రతిస్పందన ఇవ్వడం అవసరం. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడటానికి కీలకమై ఉంటుంది. భారత దేశంలో రాజకీయాలు, ప్రజాస్వామ్యం, సమతుల్యతపై డీలిమిటేషన్ ప్రక్రియ అనేక ప్రశ్నలను తెస్తోంది. ఈ ప్రక్రియ అమలులోకి వచ్చినప్పుడు దక్షిణాది రాష్ట్రాలు మరింత బలహీనంగా మారే అవకాశం ఉంది. అలాగే ఉత్తరాది రాష్ట్రాలు అధిక శక్తిని పొందవచ్చు. దీనివల్ల భారత దేశంలో ఒక కొత్త రాజకీయ వ్యవస్థ ఏర్పడే అవకాశముంది. డీలిమిటేషన్ ప్రక్రియ భవిష్యత్తులో ఉత్తరాది- దక్షిణాది రాష్ట్రాల మధ్య రాజకీయ సమతుల్యతను భారీగా ప్రభావితం చేసే అవకాశం కలిగినది. ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయించడం, దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాముఖ్యతను తగ్గించే దిశగా పని చేస్తుంది. ఈ పరిణామాల ప్రభావం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్రంగా ఉంటుంది.

# మహిళల హక్కుల పట్ల అవగాహన ఏదీ?



అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారు. మహిళలకు ఆర్థిక, రాజకీయ, సామాజికం సహా అనేక రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడంతోపాటు, వారి హక్కుల గురించి అవగాహన కల్పించడానికి ఈ వేడుకలను జరుపుకుంటారు. అయితే వందేళ్లుగా, ఈ వేడుకలు జరుపుకుంటున్నా, నేటికీ మహిళ లు అనేక సమస్యల వలయలలో కొట్టు మిట్టా డుతునే ఉన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడానికి కార్మిక ఉద్యమం నేపధ్యం ఉంది. 1908 సంవత్సరంలో మహిళలకు తక్కువ పని గంటలు, మెరుగైన ప్యాకేజీ, ఓటు హక్కు కోసం న్యూయార్క్ నగరంలో 15 వేల మంది మహిళలు భారీ ప్రదర్శన చేశారు. మహిళల ఈ డిమాండ్లకు సానుకూలమై, అమెరికాలోని సోషలిస్టు పార్టీ అధికారంలోకి వచ్చాక 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. ఈ దినోత్సవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిం చాలన్న ప్రతిపాదన కోపెన్‌హెగెన్ నగరంలో 1910లో జరిగిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్' సదస్సులో చేశారు. 17 దేశాల నుంచి ఈ సదస్సుకు హాజరైన 100 మంది మహిళలు ఏకగ్రీవంగా అంగీకరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని తొలిసారిగా 1911లో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జ ర్లాండ్ దేశాల్లో నిర్వహించారు. 1917 యుద్ధ సమయంలో రష్యా మహిళలు "ఆహారం - శాంతి" డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగారు. నాలుగు రోజుల తర్వాత అప్పటి రష్యా సామ్రాట్ నికోలస్ జా 2 సింహాసనాన్ని వదులుకోవాల్సి వచ్చింది. తాత్కాలికంగా ఏర్పాటైన ప్రభుత్వం మహిళలకు ఓటు వేసే హక్కును కల్పించిన నేపథ్యం ఉంది. మహిళలు ఈ సమ్మెకు దిగిన దినం అప్పట్లో రష్యాలో అనుసరించే జూలియన్ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 23 ఆదివారం. అయితే గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం అది మార్చి 8వ తేదీ. అందుకే మార్చి 8వ తేదీన అత్య ధిక దేశాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపు కొంటున్నారు. 1975వ సంవత్సరం లోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించ టం ప్రారంభించింది. ఈ ఏడాది జరిగేది 111వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం. 2022 అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్: "సుస్థిరమైన రేపటి కోసం ఈ రోజు లింగ సమానత్వం"... అయితే మహిళ లపై అణచివేతలు కొనసాగు తుండడం నిత్యకృత్యాలే అవుతు న్నాయి. రాజ్యాంగం ఎన్నో హక్కు లు కల్పించినా వాటిపై అవగాహన లేక పోవడంతో మరింత అన్యా యాలకు గురవు తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నా ఆచరణలో సాధ్యం కాని పరిస్థితి. తమపై వివక్షను, వేధింపులను ఎదుర్కో వడానికి వారు ఎలాంటి నేరాలకు ఎలాంటి శిక్షలు ఉంటాయో మహిళా దినోత్సవం సందర్భంగా తెలుసు కోవాల్సిన అవసరం ఉంది. భారతీయ మహిళలందరికిని సమానత్వం( నిబంధన14), వివక్ష లేకుండుట (నిబంధన 15(1), సమానావకాశాలు కల్పించడం (నిబంధన16), సమాన పనికి సమాన వేతనం (నిబంధన 39(డి), వీటితో బాటు స్త్రీలకు పిల్లలకు అనుకూలంగా ప్రత్యేక నిబంధన లను అనుమతించడం (నిబంధన 15(3), మహిళల గౌరవానికి భంగం కల్గించే ఆచారాలను లేకుండా చేయడం(నిబంధన 51(ఏ) (ఇ), అంతేగాక మహిళలు చేసేపనులలో న్యాయపరమైన, మానవోచిత పరిస్థితులలో రక్షణ కల్పించడం, ప్రసూతి సమయంలో ఉపశ మనానికి (నిబంధన 42) మహిళా రిజర్వేషన్ 73వ రాజ్యంగా సవరణ ప్రకారం సదుపాయాలను అనుమ తించడం వంటి హామీలను భారత రాజ్యాంగం కల్పించింది. సెక్షన్ 100 ప్రకారం ఆత్మరక్షణ కోసం, ఒక వ్యక్తి మీద దాడి చేస్తే సదరు వ్యక్తి చనిపోయినా మీకు శిక్ష పడదు. 166(బి) సెక్షన్ ప్రకారం.. బాధితురాలికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స ఇవ్వకపోతే సంబంధిత సిబ్బంది, యాజ మాన్యం మీద కేసు వేయవచ్చు. 228(ఏ) సెక్షన్ ద్వారా లైంగిక దాడికి గురైన మహిళ అనుమతి లేకుండా మీడియాలో ఆమె పేరు, ఫొటోలు ప్రచురించ కూడదు. అలా చేసిన పక్షంలో సదరు సంస్థపై చర్యలు తీసుకోవచ్చు. 354 సెక్షన్ ప్రకారం - స్త్రీ శరీరాన్ని లైంగిక ఉద్దేశంతో చూసినా, తాకినా, అవమాన పర్చినా, అనుమతి లేకుండా ఫొటో, వీడియో తీసినా ఈ సెక్షన్ కింద ఫిర్యాదు చేయ వచ్చు. 376 సెక్షన్ కింద18 ఏళ్ల లోపు ఉన్న యువతితో సెక్సులో పాల్గొంటే అది చట్టరీత్యా వ్యతిరేకం. ఒకవేళ ఆమె ఇష్ట ప్రకారమే చేసినా పురుషుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష పడుతుంది. 376 సెక్షన్ కింద వైద్యం కోసం వచ్చిన మహిళను లైంగిక వేధింపు లకు గురిచేస్తే వారిపై చర్య తీసుకు నేందుకు సెక్షన్ ఉపయోగ పడు తూ, ఈ సెక్షన్ కింద కేసు చేస్తే రెండు నెలల్లో విచారణ చేసి తీర్పు ఇవ్వాలి. భార్య ఉండగా.. మరో పెళ్లి చేసుకుంటే 494 సెక్షన్ ప్రకారం అతని మీద కేసు నమోదు చేయవచ్చు. కేసు రుజువైతే ఏడేళ్ల జైలు శిక్ష పడుతుంది. 498(ఏ) సెక్షన్- ఓ వివాహితను ఆమె భర్త కానీ, భర్త బంధువులు కానీ శారీర కంగా, మానసికంగా, హింసించినా, అందుకు ప్రేరేపించినా, ప్రోత్సహిం చినా ఈ సెక్షన్ కింద కేసు వేయ వచ్చు. కనీసం మూడేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించ బడుతుంది. 509 సెక్షన్ - మహిళ లతో అవమానంగా మాట్లాడినా, సైగలు చేసినా, అసభ్యకర వస్తువు లను ప్రదర్శించినా ఈ చట్టం ప్రకారం శిక్షకు అర్హులు. ఒంటరిగా ఉన్నప్పుడు అసభ్యకరంగా పాటలు పాడుతూ, శబ్దాలు చేస్తూ ఎవరైనా ఇబ్బంది పెడితే సెక్షన్ 294 ప్రకారం వారిపై ఫిర్యాదు చేయవచ్చు. కనీసం మూడు నెలలకు తగ్గకుండా వారికి జైలుశిక్ష, లేదా కొంత జరిమానా వేయవచ్చు. ఉద్దేశ పూర్వకంగా ఎవరైనా వెక్కిరించినా, అనుకరించినా, వారిపై సెక్షన్ 354(డీ) ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితులకు 3 నుంచి 5 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశముంది. పనిచేసే ప్రదేశాల్లో తోటి ఉద్యోగులు గానీ, బాస్ గానీ ఆఫీసు పనుల్లో అలుసుగా తీసుకొని సెక్సువల్ కాంటాక్ట్ కోసం ఇబ్బంది పెడితే 2013 వేధింపుల చట్టం ప్రకారం ఫిర్యాదు చేయ వచ్చు. ఒకరి ఫొటోను మార్ఫింగ్ చేసి వారి శరీరాలకు ముఖాన్ని అతికించి ఇబ్బంది కరంగా ఇంటర్నెట్‌లో షేర్ చేస్తున్న సంఘటనలలో సెక్షన్ 499 ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష పడవచ్చు. ఒక మహిళను దౌర్జన్యంగా, బల ప్రయోగం వల్ల తన శరీరంపై ఉన్న దుస్తులను తీసివేసినా, ఆ వ్యక్తికి సెక్షన్ 354(బీ) ప్రకారం 3నుండి7 ఏళ్ల జైలు శిక్ష పడుతుంది. 13/2013 సవరణల చట్టం ద్వారా ఈ సెక్షన్ అదనంగా చేర్చబడింది. ఒక మహిళ, విద్యార్థినికి సంబం ధించిన రహస్య వ్యక్తిగత ఫొటోలు తీయడం, వీడియోలు తీసి వాటిని ఇతరులకు పంపించినా 354(సీ) సెక్షన్ కింద ఏడాది నుంచి మూడేళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది. వ్యభిచారానికి, 18 ఏళ్లలోపు బాలికను కొనుగోలు చేసినా సెక్షన్ 373 ప్రకారం పదేళ్ల జైలుశిక్ష విధించడంతో పాటు జరిమానా విధిస్తారు. బాలికను వ్యభిచారానికి మారేందుకు ప్రోత్సహించినా, ప్రలోభ పెట్టినా సెక్షన్ 366(ఏ) కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించ బడుతుంది. నిండు గర్భిణిని చంపాలనే ఉద్దేశంతో చేపట్టిన ఒక చర్య పర్యవసానంగా ఆమె చనిపోతే నేరస్థుడిపై సెక్షన్ 316 ప్రకారం ప్రాణహరణం కింద, నేరం మోప బడుతుంది. ఆమె మరణించడానికి బదులుగా గర్భంలోని శిశువు మరణిస్తే 10 ఏళ్ల వరకు జైలుశిక్ష పడుతుంది. ఒక బృందంలోని సభ్యులు ఒక మహిళపై లైంగిక దాడి చేసిన సందర్భాల్లోనూ వారిలో ప్రతి వ్యక్తి నేరానికి పాల్పడి నట్లే పరిగణించ బడుతుంది. సెక్షన్ 376-బీ కింద ప్రతి ఒక్కరికీ 20 ఏళ్లు తగ్గకుండా జీవితఖైదు శిక్ష విధిస్తారు. 13/2013 సవరణ చట్టం ద్వారా ఈ సెక్షన్ సవరించబడింది. స్త్రీ, బాలికను గానీ తన ఇష్టానికి వ్యతిరేకంగా ఓ వ్యక్తిని వివాహం చేసుకునేందుకు బలవంతంగా అంగీకరించాలని ఒత్తిడి తేవడం, ఆ స్త్రీని అపహరిస్తే బలవంతంగా వివాహం చేసుకునే సెక్షన్ 366 కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా పడుతుంది. ఇలాంటి చట్టాల ఎన్నో గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలి. అలాగే సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్త్రీల పట్ల బాధ్యతగా ప్రవర్తించాలి. సాటి మనుషులుగా మహిళలకు సామాజిక బాధ్యతగా సహకరించాలి.

# లైంగిక వేధింపులపై చట్టపర చర్యలు



పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడటం వారి ప్రాథమిక హక్కులను హరించడమే. ఆయా సందర్భాలలో మహి ళలు అన్యాయానికి, అసమానత లకు, గురవుతుండడం తరుచూ జరుగుతున్నదే. లింగసమానత్వం విషయంలో ఆశించిన స్థాయిలో సమాజంలో మార్పు రాకుండా ఉండడం చూస్తున్నదే. లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ పేరుతో జరిగే అనిష్టపూర్వక, ఆమోద యోగ్యం కాని లైంగిక ప్రవర్తనలు భారతదేశంలోనే కాక ప్రపంచ మంతటా అడ్డుకట్ట వేయలేకపోతుండడం పాత విషయమే. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నేరాల్లో అత్యధిక భాగం పురుషులు వల్ల మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలే. అయితే ఏ మహిళ గానీ, పురుషుడు గానీ తమ వ్యక్తిగత గౌరవానికి హోదాకూ భంగం కలిగించే అటువంటి ప్రవర్తననూ దానివల్ల వ్యక్తులకూ, సంస్థలకూ, సమాజానికి జరిగే హానికర ప్రభావాలనూ సహించ వలసిన అవసరం లేకుండా ప్రపంచ దేశాలు పకడ్బందీ చర్యలు గైకొంటున్నాయి. అలాంటి ప్రవర్తనా ధోరణిని అణిచివేయ వలసిన అవసరాన్ని గుర్తించి అనేక దేశాలు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులని నిషేధిస్తూ, వాటికి వ్యతిరేకంగా చట్టబద్ధమైన చర్యల్ని చేపట్టాయి. పని ప్రదేశాల్లో మహిళల పట్ల జరిగే లైంగిక వేధింపుల (నిరోధం, నివార ణ, పరిహారాలు) చట్టం, 2013 ను ఆమోదించడం ద్వారా భారతదేశం కూడ మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై చర్యలను బలోపేతం చేసింది. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం, 2013 అనేది భారత దేశంలో మహిళలకు కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నించి రక్షణ కలిగించటానికి ఏర్పడ్డ చట్టం. ఇది 2012 సెప్టెంబరు 3న లోక్ సభ ఆమోదం పొందింది. తర్వాత రాజ్య సభలో 2013 ఫిబ్రవరి 26న ఆమోదం పొందింది. ఈ బిల్లు చట్టం 2013 డిసెంబరు 9న అమలులోకి వచ్చింది. మహిళల మీద పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ఈ చట్టం రక్షణ కల్పిస్తుంది. పని ప్రదేశాల్లోని లైంగిక వేధింపులకు వ్యతిరేకమైన ఫిర్యాదులకు పరిహా రం అందేలా చూస్తుంది. మతం, జాతి, కులం, లింగ భేదం, లేదా ఇతరముల ఆధారంగా జీవన హక్కును, వ్యక్తిగత స్వేచ్ఛను అరికట్టడానికి వీలు లేదని రాజ్యాం గం స్పష్టం చేస్తున్నది. భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ 14, 15 ప్రకారం లైంగిక వేధింపు అనేది స్త్రీ ప్రాథమిక సమాన హక్కులను ఉల్లంఘిస్తుంది. అంతేకాక ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు, హుందాగా జీవించే హక్కు, ఏ వృత్తి, ఉద్యోగం, వాణిజ్యం లేదా వ్యాపారం అయినా చేపట్టే హక్కుల లో నే లైంగిక వేధింపులు లేని వాతా వరణంలో పని చేసే హక్కు కూడా ఉంది. లైంగిక వేధింపులనేవి మహిళలకు సమాన అవకాశాలకూ సమానత్వ ప్రాతిపదికను పొందేందుకు అడ్డంకు అవుతాయదన్న కారణంగా భారత ప్రభుత్వం ప్రత్యేకించి కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడంలో నిబద్ధతను కన పరిచాయి. అలాగే మార్గదర్శ కాలను లేబర్ కమీషనర్లకు, అంతర్గత ఫిర్యాదుల కమిటీలకు మార్గదర్శక సూత్రాలను రూపొందిం చడం జరిగింది. పని ప్రదేశాల్లో మహిళా ఉద్యోగుల పట్ల జరిగే లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, పరిహారాలు) చట్టం 2013, అమలులో భాగంగా, కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాల్లోనూ, జిల్లా స్థాయిల్లోనూ, ఉద్యోగుల, పనివార ల, మహిళా సంస్థల్లోనూ ఉపయో గించేందుకు ఎప్పటికప్పుడు యీ చట్టం లోని మార్గదర్శక సూత్రాలను వర్తమాన పరిస్థితులకు అనుగుణం గా మెరుగుపర్చు కోవచ్చునని నిర్ణయించడం జరిగింది. ఒకే చోట పనిచేస్తున్న సమయంలో మగ, ఆడవాళ్ల, మధ్య స్నేహ పూర్వక బంధాలు ఏర్పడటం సర్వ సాధారణం. అయితే కొన్ని సందర్భా లలో వారి మధ్య సంభాషణలు, ప్రవర్తనలు శ్రుతి మించే అవకాశమూ ఉంటుంది. ఇద్దరికీ ఇబ్బంది లేనప్పుడు ఎలాంటి సమస్యా లేదు. పరస్పర అంగీకారం కొరవడి, మహిళ అభ్యంతరం చెప్పాక కూడా అవతలి వ్యక్తి అలానే వ్యవహరిస్తే అది లైంగిక వేధింపు కిందకే వస్తుంది. వేధించే వ్యక్తి ఆఫీసులో తమకంటే పై స్థాయిలో ఉన్నవాడైతే, వాళ్లపై ఫిర్యాదులు తమ ఉద్యోగా లకు ఎసరు పెట్టే ప్రమాదం ఉందని వారు భయపడుతు న్నారు. అందుకే వారు ధైర్యంగా ఫిర్యాదు చేయ లేకపోతు న్నారు. ఒక్కో సందర్భం లో ఆ వ్యక్తి ఏదైనా చేస్తాడనే భయం తో కూడా మహిళ లు మౌనంగా ఉండిపోతున్నారు. చట్ట ప్రకారం పది మందికన్నా ఎక్కువ సిబ్బంది ఉన్న ప్రతి సంస్థా 'అంతర్గత ఫిర్యాదుల కమిటీ'ని ఏర్పాటు చేయాలి. దానికి ఒక సీనియర్ మహిళా ఉద్యోగి నాయ కత్వం వహించాలి. అందులో సగానికి పైగా మహిళా సభ్యులుం డాలి. మహిళల కోసం పనిచేసే ఏదో ఒక ఎన్జీవో ప్రతినిధికి కూడా అందులో సభ్యత్వం ఉండాలి. పదిమందికంటే తక్కువ సిబ్బంది ఉన్న సంస్థల్లో ఎవరైనా మహిళా ఉద్యోగి వేధింపులకు గురైతే, జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేయాలి.

# భారత రాజ్యాంగ రక్షణ మనందరి బాధ్యత

**మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**రాజ్యాంగం కల్పించిన కనీస సదుపాయాలు కూడు, గుడ్డ విద్యా వైద్యం వసతి పేదలకు అందాలి**

**ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఐక్యతతో పోరాడి హక్కులను సాధించుకోవాలి**

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ కోరారు. ఈ మేరకు ఎన్ టి పి సి ఎఫ్ సి ఐ కూడలిలోనీ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహనీయులకు జ్ఞానమాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్రానికి పూర్వం శూద్రులకు ఎటువంటి హక్కులు లేవని, డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే ప్రతి ఒక్కరికీ రిజర్వేషన్లు అందుతున్నాయని తెలిపారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. యువత మద్యం మత్తు పానీయాల అలవాటు కాకుండా ఉన్నత చదువులు చదివి గొప్ప వాళ్ళు కావాలని ఆకాంక్షించారు, మహిళలకు సమాన హక్కులు కావాలని కృషి చేసిన అంబేద్కర్ నీ గుర్తుంచుకోవాలని తెలిపారు. మహిళలకు రాజ్యాంగం ద్వారా పురుషులతో సమాన హక్కులు కల్పించబడ్డాయని, మహిళ వంటింటికే పరిమితం కాకుండా విద్యావేత్తలుగా ఎదగాలని తెలిపారు. . బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా ఎదగడం కోసం తమ వంతు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. సమ సమాజం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. యువత , మహిళలు విద్యాపరంగా ఎదగాలని మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని వారి యొక్క ఆశయాల కనుగుణంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాలుగో డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్, సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు ముడిమడుగుల సురేష్, సానపురి శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ పెగడపల్లి నారాయణ ఎన్టిపిసి పట్టణ అధ్యక్షులు దుమ్ముడు శేఖర్ రెండవ డివిజన్ అధ్యక్షులు నాగభూషణం 23వ డివిజన్ అధ్యక్షులు



రాసపల్లి రమేష్ రాసపల్లి సాయి రేవల్లి లక్ష్మణ్ ఎర్రల కుమారస్వామి తగురం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహనీయులకు జ్ఞానమాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే ప్రతి ఒక్కరికీ రిజర్వేషన్లు అందుతున్నాయని తెలిపారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. దళితులు విద్యావేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. దళితులు ఆర్థికంగా ఎదగడం కోసం తమ వంతు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. సమ సమాజం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. యువత , మహిళలు విద్యాపరంగా ఎదగాలని మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని వారి యొక్క ఆశయాల కనుగుణంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాలుగో డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్, సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు ముడిమడుగుల సురేష్, సానపురి శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ పెగడపల్లి నారాయణ ఎన్టిపిసి పట్టణ అధ్యక్షులు దుమ్ముడు శేఖర్ రెండవ డివిజన్ అధ్యక్షులు నాగభూషణం 23వ డివిజన్ అధ్యక్షులు

రాసపల్లి రమేష్ రాసపల్లి సాయి రేవల్లి లక్ష్మణ్ ఎర్రల కుమారస్వామి తగురం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా కళాకారుడు అమరజీవి కామ్రేడ్ జాకబ్ చిరస్మరణీయుడు.

**ప్రజా, కార్మిక కళాక్షేత్రంలో సాంస్కృతిక సేనాని జాకబ్ సేవలు మరువలేనివి.**

**విగ్రహ ఆవిష్కరణ స్మారక సభలో వక్తలు.**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** ప్రజా కళాకారుడు అమరజీవి కామ్రేడ్ జాకబ్ చిరస్మరణీయుడని, ప్రజా, కార్మిక కళాక్షేత్రంలో సాంస్కృతిక సేనానిగా జాకబ్ సేవలు మరువలేనివని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖని న్యూ అశోక్ థియేటర్ వద్ద ప్రజా నాట్యమండలి ఏర్పాటు చేసిన జాకబ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం స్థానిక భాస్కర్ రావు భవన్ లో జరిగిన స్మారక సభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కామ్రేడ్ జాకబ్ సింగరేణి ఉద్యోగి గా ఉంటూ సిపిఐ, ఏఐటియుసి కి అనుబంధం గా ఉన్న ప్రజానాట్యమండలిలో జాతీయ స్థాయిలో ప్రజలకు, కార్మికుల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం తన రచనల ద్వారా, పాటల ద్వారా ప్రజా, కార్మిక కళాక్షేత్రంలో సాంస్కృతిక సేనానిగా ఉంటూ సేవలు అందించి పలువురి ప్రశంసలు అందుకున్నాడని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే జాకబ్ అభ్యుదయ భావాలను అలవర్చుకొని కళ ప్రజల కోసం అని నమ్మి ప్రజా నాట్య మండలి, ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ జాతీయ నాయకులు గా ఎదిగాడని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా పలువురు వక్తలు మాట్లాడుతూ జాకబ్ ప్రజా కళల కోసం అంకిత భావంతో పాటు పడినాడని, రచయిత గా, నటుడిగా, గాయకుడి గా, దర్శకుడి గా బహుముఖ ప్రజ్ఞాశాలి గా వెలిగొందాడని, సింగరేణి లో కోల్ ఇండియా స్థాయి లో గజళ్ళు గానం చేసి దాదాపు ఇరవై సార్లు సింగరేణి తరపున ప్రాతినిధ్యం వహించి పది రాష్ట్రాల్లోనూ ప్రతిభను చూపి కంపెనీ ఖ్యాతి ని ఇనుమడింప చేసి గొప్ప కళాకారుడి గా రాణించాడని వారు పేర్కొన్నారు. పదవి విరమణ చేసిన తర్వాత తన శేష జీవితాన్ని కళకే అంకితం చేద్దామనే ఆలోచనలో ఉన్న జాకబ్ గుండె పోటు తో తన ప్రాణాలను కోల్పోవడం కళాకారులకు తీరని లోటని వారు పేర్కొన్నారు. జాకబ్ ఆశయాలను, ఆయన కళారూపాలను కొనసాగించాలని అప్పుడే ఆయనకు ఘన నివాళులు అర్పించిన వారమవుతామని వారన్నారు. ఇప్టా జాతీయ నాయకులు కె.స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సీనియర్ జర్నలిస్టులు మాదాసు రాంమూర్తి, మల్లావఝుల వంశీ, కవి, రచయిత బానూరి సత్యనారాయణ, తారా కల్చరల్ అకాడమీ బాధ్యులు సంకె రాజేశ్ , జాకబ్ సోదరి యాంజిలా డెవిస్ లు మాట్లాడగా, ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి రేగుంట చంద్రశేఖర్, సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోసిక మోహన్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నం లక్ష్మి నారాయణ, జాకబ్ సతీమణి శ్రీమతి లలితా జాకబ్ లు వేదిక పై ఆసీనులు కాగా, కవి, రచయిత రాకుమార, చంద్ర పాల్, నాయకులు ఎల్ ప్రకాష్, కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, ఎం.ఎ.గౌస్, శేఖర్, కరీం, ఆసాల రమ, తిరుమల, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ లు పాల్గొన్నారు, కళాకారుడు దయా నర్సింగ్ రచించిన జాకబ్ స్మృతి గీతం సి.డి ని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య తదితరులు ఆవిష్కరించగా, ఇట్టి గీతాన్ని ఇప్టా జాతీయ నాయకులు కవ్వంపల్లి స్వామి ఆలపించారు. సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు వందన సమర్పణ చేయగా ప్రజా కళాకారులు వై.లెనిన్, చీకటి అంజన్న, ఎజ్జ రాజయ్య, మొండన్న , కొప్పుల రాజనర్సు, జనగామ రాజ నర్సు, ఈదునూరి పద్మ, జూల మోహన్, జాలిగం రాజు జాకబ్ స్మృతి గీతాలు ఆలపించారు.




# స్త్రీ శక్తి నిరుపమానం అనిర్వచనీయం

**మమతానురాగాల ప్రత్యక్ష దేవత మాతృమూర్తి**

**స్త్రీ అంటే త్యాగం ,ప్రేరణ ,శక్తి స్వరూపం**

**మహిళల ఓపిక సముద్రమంత, బరువు, బాధ్యతలు భూదేవంత**

**ప్రతి మనిషి మెతుకులో, బతుకులో అన్నపూర్ణాదేవి రూపం**

**ఓ స్త్రీ తలెత్తి పోరాడు... విజయాన్ని సాధించు**

**నవభారత్ నిర్మాణంలో మహిళా శక్తి అపూర్వం, అమోఘం**

**ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సింగర్ రచయిత మిట్టపల్లి సురేందర్...!**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామ రాజ్యంలో రామగుండం స్టార్ మహిళ ప్రతి ఏటా తమ శక్తిని కనబరుస్తున్నారని రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి అన్నారు. ఈ మేరకు శనివారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను స్టార్ మహిళ 2025 పేరిట ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగర్ రచయిత మిట్టపల్లి సురేందర్ పాల్గొని తన ఆట పాటలతో మహిళలందరిని ఉత్తేజ పరిచారు. ఈ యొక్క స్టార్ మహిళ కార్యక్రమంలో సుమారు 800 మంది మహిళలు, బాలికలు అత్యంత ఉత్సాహంతో పాల్గొని పాటల పోటీలలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఆడి, పాడి ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ చేసుకున్నారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. స్త్రీ శక్తి నిరుపమానం, అనిర్వచనీయం అని అన్నారు. మమతానురాగాల ప్రత్యక్ష దేవత మాతృమూర్తి అని తెలిపారు. స్త్రీ అంటే త్యాగం ,ప్రేరణ ,శక్తి స్వరూపం అని కొనియాడారు. మహిళల ఓపిక సముద్రమంత, బరువు బాధ్యతలు భూదేవంత అని ప్రతి మనిషి మెతుకులో, బతుకులో అన్నపూర్ణాదేవి రూపమై, బరువు బాధ్యతలు మోస్తున్న భూదేవి అయి విరజిల్లుతున్నది అని అన్నారు. వీరపత్నిగా వీరమాతగా జేజేలందుకొనే వీరనారీ శిరోమణి అని అన్నారు. విజ్ఞత పెరిగి నాగరికత నేర్చిన తరుణాన కూడా నేటికీ




మహిళలపై దాడులు జరుగుతుండడం అత్యంత బాధాకరమైన విషయమని చెమ్మగిల్లారు. చట్టాలు మరింత కఠినం కావాలని మహిళ వైపు అసభ్యతగా చూడడానికే పురుష ప్రపంచం భయపడాలి అని అన్నారు. ఓ స్త్రీ అందుకే తలెత్తి పోరాడు అన్ని రంగాల్లో విజయాన్ని సాధించు అని పిలుపునిచ్చారు. నవభారత నిర్మాణంలో మహిళల పాత్ర అపూర్వం అమోఘమని ప్రశంసించారు. ఆటల పోటీలలో స్టార్ మహిళ 2025 అవార్డును గెలుచుకొని పదివేల రూపాయల క్యాష్ ప్రైజ్ ( ఎన్.రమ్య ),5 వేల క్యాష్ ప్రైజ్ ( స్వప్న రెడ్డి ), 3వేల రూపాయల క్యాష్ ప్రైజ్ (డి.అనిత) పొందారు. ప్రతి ఏడాది తన ఊపిరి ఉన్నంతవరకు స్టార్ మహిళ కార్యక్రమం నిర్వహిస్తానని హామీ ఇచ్చారు సంధ్య రాణి. అసలు సిసలైన స్టార్ మహిళ సంధ్యారాణి అని అక్కడికి వచ్చిన 800 మంది మహిళలు తనతో సెల్ఫీలు, ఫోటోలు దిగడం కొస మెరుపు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడూరి రమేష్, జనగామ భూమయ్య,మిట్టపల్లి సతీష్,తోట కుమారస్వామి,జక్కన భాలు,ప్రవీణ్,కండె సాగర్,కొలిపాక శంకర్,పద్మ,అపర్ణ,లత, తదితరులు పాల్గొన్నారు..

# వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా అంకరి కుమార్

**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి గా నాంపెల్లి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మంథని పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అంకరి కుమార్ మాట్లాడుతూ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారం తో గ్రౌండ్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామన్నారు. గౌరవ అధ్యక్షులుగా రావికంటి మనోహర్, కొమురోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఇసంపల్లి కొమురయ్య, వేల్పుల గట్టయ్య, సహాయ కార్యదర్శులుగా కుక్కడపు రామ్మూర్తి, చిట్టిమెల్ల సంతోష్, కోశాధికారిగా చిలువేరి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంధం ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సహాయ కార్యదర్శిగా విష్ణ భక్తుల రఘు, తాటి సమ్మయ్య గౌడ్, క్రీడా కార్యదర్శిగా మూడెత్తుల సమ్మయ్య, సాంస్కృతిక కార్యదర్శిగా లక్కాకుల నాగరాజు, లీగల్ అడ్వైజర్ గా అడ్వకేట్ రాజేందర్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జైలుకు పోయిన జల్సాలు మానలేదు..



**బ్యాటరీల దొంగతనాలతో అడ్డంగా దొరికిన మాజీ నేరస్తులు**

**దొంగ తనాలని వృత్తిగా ఎంచుకొని అనేకమార్లు జైలుకు పోయిన జల్సాల మోజు తీరక తిరిగి దొంగ తనలకు పాల్పడి అడ్డంగా దొరికిన బ్యాటరీల దొంగలు.**

**అగ్నిధారా న్యూస్,( రామగుండం):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శాస్త్రి నగర్ లో ఈ నెల 3న లారీ లకు సంబంధించిన 22 బ్యాటరీలను దొంగతనం చేసిన దొంగలను సుల్తానాబాద్ పోలీసులు శాఖ చక్యంగా పట్టుకున్నట్లు ఎస్ ఒక ప్రకటన లో తెలిపారు.

ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ....మంచిర్యాల జిల్లా సి సి సి నస్పూర్ గాంధీనగర్ కు చెందిన మోటం శ్రీను( 29 )సంవత్సరాలు గ్రామంలో ఖాళీ బీరు సీసాలు ఏరుకొని విక్రయిస్తూ జీవించేవాడు. బీరు సీసాలు విక్రయించగా వచ్చిన డబ్బులు తన అవసరాలకు జల్సా లకు సరిపోకపోవడంతో దొంగతనాలు చేసి సులభంగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో 2019 సంవత్సరంలో వెల్గటూర్ మండలంలోని రాజారాం పల్లి గ్రామంలో ఓ మొబైల్ షాప్ లో షెటర్ తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడగా వెల్గటూర్ పోలీసులు శ్రీను ను అరెస్టు చేసి జైలుకు పంపగా తిరిగి బెయిల్ పై వచ్చి మళ్లీ బీరు సీసాలు వ్యాపారం చేస్తూ 2021 సంవత్సరంలో ఇందారం శివారులో జైపూర్ మండలంలో ఓ హార్డ్వేర్ షాపులో సుమారు ఐదు టన్నుల ఇనుము మరియు సీసీటీవీ మానిటర్ డివిఆర్ ను దొంగలించగా జైపూర్ పోలీసులు కేసు నమోదు చేసి జైలుకు తరలించారని తెలిపారు. తిరిగి జైలు నుండి వచ్చిన మోటం శీను తన సమీప బంధువు అయినా తూర్పాటి మహేష్( 29) సంవత్సరాలు గణేష్ నగర్, అరుణ్ అక్క నగర్ శ్రీరాంపూర్ మంచిర్యాల జిల్లా మేస్త్రి పని చేస్తూ జీవించేవాడని మోటం శ్రీనుతో కలిసి ఈనెల 03 నా శీను మారుతి జెన్ కారులో కరీంనగర్ కు వెళ్లి తమ పనులు ముగించుకొని తిరిగి రాత్రి 11:30 గంటల సమయంలో మంచిర్యాలకు వెళుతుండగా మార్గమధ్యలో శాస్త్రి నగర్ హనుమాన్ టెంపుల్ వద్ద లారీలు నిలిపి ఉండడం చూసి దాదాపు రాత్రి 11:30 గంటల సమయంలో 22 లారీల బ్యాటరీలను చోరీకి పాల్పడి తమ కారులో నస్పూర్ కు తరలించి భద్రపరచారని తిరిగి నేడు వాటిని విక్రయించేందుకు కరీంనగర్ తరలిస్తుండగా సుల్తానాబాద్ చెరువు కట్ట సమీపాన పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించగా అనుమానస్పదంగా కనిపించడంతో తనిఖీచేగా లారీలకు సంబంధించిన 22 బ్యాటరీలు కారులో కనిపించడంతో నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా చోరీకి పాల్పడినట్లు అంగీకరించారని ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. లారీ యజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# వాహనదారులకు కౌన్సిలింగ్



**- ఎస్సై డి. రమేష్**

**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని టౌన్ లో ఎస్సై ఆధ్వర్యంలో ఆదివారం రోజున మంథని సిఐ బి.రాజు ఆదేశాల మేరకు నెంబర్ ప్లేట్ లేని వాహనాలు అండ్ త్రిబుల్ రైడింగ్ బైక్స్, అనుమతులేని అధిక శబ్దం వచ్చు సైలెన్సర్లు లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రైవర్లకు లైసెన్స్ లేకుండా , త్రిబుల్ రైడింగ్ చేసిన నెంబర్ ప్లేట్ లేకున్నా , డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని అటువంటి వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి ఫైన్ విధించడం జరిగిందని అనంతరం వారి వాహనాలను విడుదల చేసినట్లుగా ఎస్సై రమేష్ తెలిపారు.

# గీత కార్మికునికి గాయాలు



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి :** బోజన్నపేట కి చెందిన బాలసాని రవీందర్ గౌడ్, అనే కల్లు గీతా కార్మికుడు శుక్రవారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కి తాడు గీస్తుండగా ప్రమాదవశాత్తు అకస్మాత్తుగా, చెట్టునుండి కిందపడి తీవ్ర గాయాలు అయ్యాయి. నిరుపేద కుటుంబానికి చెందిన రవీందర్ ని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని,గ్రామ గౌడ సంఘ అధ్యక్షులు కోరారు.

# రాయల సుభాష్ చంద్ర బోస్ ఆశయాలని కొనసాగిద్దాం

## న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి నరేష్

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** విప్లవ మేధావి,ప్రతిఘటన ఉద్యమ దళపతి దివంగత రాయల సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయం లో ఆదివారం విప్లవ మేధావి,ప్రతిఘటన ఉద్యమ దళపతి దివంగత రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవన్న 9వ వర్ధంతి సభను నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ మాట్లాడుతూ రాయల సుభాష్ చంద్రబోస్ ఖమ్మం జిల్లా పిండిపోలు గ్రామంలో పుట్టి విద్యార్థి దశలోనే తిరుమలాయపాలెం మండలంలో భూస్వాములు,పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు.దేశంలోని ఆర్థ వలస,అర్థ భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించారన్నారు.వ్యవసాయక విప్లవాన్ని ఇరుసుగా చేసుకొని నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని భావించారని,అందుకు దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాయే సరియైన మార్గమని భావించి 1968లో అజ్ఞాతంలోకి వెళ్లాడన్నారు.గోదావరి లోయ పరివాహ ప్రాంతంలో ఆత్మరక్షణ దళాలు ఏర్పాటు చేసి ఆ దళాలకు అధిపతిగా ఉంటూ పేదలకు లక్షలాది ఎకరాలు భూములు పంచారని తెలిపారు. పార్టీలో అతివాదులకు,అవకాశవాదులకు చీలిక వాదులకు వ్యతిరేకంగా పార్టీని ఆయన జీవితాంతం సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ గానే ఐక్యంగా పార్టీని కాపాడారని,దేశంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కారం కావాలంటే పార్టీకి ప్రజా సంఘాలు ఉండాలని విజ్ఞప్తి చేశారు.ప్రజా సంఘాలు పెట్టి ప్రజలు ఎదుర్కొంటున్న విద్య,వైద్యం,పంటలకు గిట్టుబాటు ధరలు,ఫీజు రియంబర్స్మెంట్, కార్మిక సమస్యలు,భూ సమస్యలు,తాగు,సాగు నీటి కోసం ప్రాజెక్టుల నిర్మాణానికి అనేక పోరాటాలు నిర్వహించినట్లు చెప్పారు.రవన్న ఎంచుకున్న లక్ష్యాలను పరిపూర్తి చేయాలని,బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ,సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఐ ఎఫ్ టీ యు జిల్లా నాయకులు చిలుక శంకర్,ఈదునూరి రామకృష్ణ,ఐ.రాజేశం,డీ.బుచ్చమ్మ,ఎం కొమరయ్య,చింతల శేఖర్,ఎడ్ల రవికుమార్,ఐ.సాంబయ్య,లక్ష్మి,పద్మ ,శ్రీనివాస్,సంతోష్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా పలు సేవ కార్యక్రమాలు

## మహిళలను సన్మానించిన ఫైట్ ఫర్ సొసైటీ నిర్వహకులు

## మహిళల హక్కులకై పోరాడాలి, అన్ని రంగాలలో మహిళలు ముందు ఉండాలి

## మద్దెల దినేష్

అగ్ని ధార న్యూస్,( రామగుండం): ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాలలో మహిళలు సాధించిన విజయాలకు గుర్తుగా, వారిని గౌరవించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. ఇందులో భాగంగా రామగుండం తబితా ఆశ్రమంలో పలు రంగాలలో సేవలందిస్తున్న గౌరవ మహిళలకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో రాత్రి జిల్లా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి సన్మానించడం జరిగింది. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం అనేది, ఒక వేడుక కంటే ఎక్కువ ఇది ప్రతి మహిళలో దాగి ఉన్న శక్తిసామర్థ్యాల జ్ఞాపకం అని అన్నారు. మన దేశంలో మహిళా వ్యవస్థాపకులు కేవలం వ్యాపారాలను మాత్రమే కాకుండా, భవిష్యత్తుకూడ రూపొందిస్తున్నారు. నేడు కొత్త వ్యాపార రంగంలో కానీ ఇతర రంగాలలో కాని అడుగుపెడుతున్న తరుణంలో ప్రతి దాంట్లో ప్రస్తుతం నలుగురు వ్యక్తులలో ఒకరు స్త్రీ ఉండడం గమనార్హం, గర్వించదగ్గ విషయం. ఇది కేవలం గణాంకాల కోసంచెప్పుకునే సంఖ్య కాదని, వారు సొంతంగా నిలపడుతున్నారనె దానికి నిదర్శనం అన్నారు. మహళలు పురోగతి సాధించాలంటే ఒంటరి ప్రయత్నం కాకుండా, సమిష్టిగా కృషి చేయాల్సి ఉంటుందన్నారు. ఇది వ్యవస్థాగత అడ్డంకులను ఛేదించడానికి, ఆర్థిక, వృత్తిపరమైన అభివృద్ధికి, స్త్రీ సామర్థ్యాన్ని గుర్తించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. నిజమైన సాధికారత పని ప్రదేశానికంటే ఉత్తమంగా ఉంటుందని, మహిళలను నాయకులుగా, ఆవిష్కర్తలుగా, సమాజంలో మార్పు తీసుకొచ్చేవారిగా అభివృద్ధి చెందలన్నారు. దీనికోసం మహిళా దినోత్సవం నుంచే పాటు పడాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో గోలివాడ చంద్రకళ, దార శుశిల, రామ, స్వప్న, అబ్బోజు శ్రీదేవి, అన్నపూర్ణ, కంది సుజాత, శిరీష, సునీత, విమల తస్లీ, అనంతమ్మ, కవిత, రజిత, శ్రీదేవి, తో పాటు వై. లెనిన్, గంగరపు ప్రసాద్, మానస్ కుమార్, ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం నెపంతో దళితుడిపై ఏఎస్సై థర్డ్ డిగ్రీ

**తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి మార్చి 09 :**థర్డ్ డిగ్రీ ఉపయోగించిన ఏఎస్సైపై చర్యలు తీసుకోవాలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో కోడి పుంజు చోరీ విచారణలో ఒక దళితుడిని చిత్రహింసలకు గురి చేసిన ఏఎస్ఐ రామ్మూర్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు మాట్లాడారు. కోడిపుంజును దొంగిలించారంటూ అప్పారావు అనే వ్యక్తి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో తనను పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఏఎస్సై రామ్మూర్తి చిత్రహింసలు పెట్టారని నాగరాజు ఆరోపించాడు. తనను దొంగతనం ఒప్పుకోవాలని విద్యుత్ షాక్ కూడా పెట్టారన్నారు. తనపై ఉపయోగించిన థర్డ్? డిగ్రీకి వారం రోజులు పాటు ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకొని వచ్చానని, అయినా సంవత్సరం పాటు లేవలేని పరిస్థితి



ఉందంటూ కన్నీటిపర్వతమయ్యాడు. దళిత సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు మాట్లాడుతూ దొంగతనం నెపంతో దళితుడిపై థర్డ్ డిగ్రీ ఉపయోగించడం దారుణమని, దీన్ని స్పెషల్ కేసుగా తీసుకొని ఏఎస్సై పై చర్యలు తీసుకోవాలని ఎస్పీ, డీజీపీని కోరారు.

# బిజినెస్

## మహిళా దినోత్సవం సందర్భంగా ఈ బ్యాంకు ప్రత్యేక ప్రయోజనాలు!



మహిళా దినోత్సవం సందర్భంగా దేశ ఓ బ్యాంకు మహిళలకు ఒక ప్రత్యేక బహుమతిని అందించింది. బ్యాంక్ ఆఫ్ బరోడా శుక్రవారం ఆటో స్వీప్ సౌకర్యంతో దీూదీ గ్లోబల్ ఉమెన్ సేవింగ్స్ అకౌంట్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. దీని వలన వినియోగదారులు తక్కువ ధరలకు గృహ రుణాలు, ఆటో రుణాలను పొందగలుగుతారు. అలాగే వడ్డీ రేట్లు కూడా ఎక్కువ పొందవచ్చు. మహిళా ఖాతాదారుల కోసం అటువంటి ఖాతాను ప్రవేశపెట్టిన మొదటి ప్రభుత్వ రంగ బ్యాంకు బ్యాంక్ ఆఫ్ బరోడా. ఈ ఖాతాలో రుణంపై ప్రాసెసింగ్ ఫీజు కూడా తక్కువగా ఉంటుంది. బ్యాంక్ తన కీలకమైన చీ=× ఆఫర్‌లలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రీమియం చీ=జు (రెసిడెంట్ ఎక్స్‌టర్నల్ అకౌంట్), చీ=ా (రెసిడెంట్ ఆర్డినరీ అకౌంట్) సేవింగ్స్ అకౌంట్‌లను పునరుద్ధరించింది. తద్వారా కస్టమర్లకు మరింత ప్రయోజనకరమైన బ్యాంకింగ్ అనుభవాన్ని అందించడానికి దాని లక్షణాలు, ప్రయోజనాలను మెరుగుపరుస్తుంది. బ్యాంక్ ఆఫ్ బరోడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బినా వహీద్ మాట్లాడుతూ.. దీూదీ గ్లోబల్ ఉమెన్ ఎన్‌ఆర్‌ఈ, ఎన్‌ఆర్‌ఓ సేవింగ్స్ అకౌంట్ నేటి ప్రపంచ భారతీయ మహిళల మారుతున్న గతిశీలతను గుర్తిస్తాయి. మహిళలకు ప్రీమియం బ్యాంకింగ్ అధికారాలు, ఆలోచనాత్మకంగా రూపొందించిన సౌకర్యాలను అందించడం ద్వారా వారిని సాధికారపరచడానికి ఇది రూపొందించింది. సవరించిన దీూదీ ప్రీమియం ఎన్‌ఆర్‌ఈ, ఎన్‌ఆర్‌ఓ సేవింగ్స్ ఖాతా అనేక బెనిఫిట్స్ తో వస్తుంది. వీటిలో మెరుగైన లావాదేవీ పరిమితులతో డెబిట్ కార్డ్, ఉచిత దేశీయ, అంతర్జాతీయ లాంజ్ యాక్సెస్, ఉచిత సేఫ్ డిపాజిట్ లాకర్లు, ఉచిత వ్యక్తిగత, విమాన ప్రమాద బీమా కవరేజ్ ఉన్నాయని బ్యాంక్ తెలిపింది.


## వారాంతం మార్కెట్లలో ఊగిసలాట



వరుసగా రెండు రోజులు లాభాల్లో సాగిన మార్కెట్లకు మళ్లీ వాణిజ్య యుద్ధ భయాలు పట్టుకున్నాయి. వారాంతం సెషన్‌లో తీవ్ర ఊగిసలాట మధ్య తుదకు నష్టాలు చవి చూశాయి. శుక్రవారం సెషన్‌లో బిఎస్ఇ సెన్సెక్స్ 7.51 పాయింట్లు తగ్గి 74,333కు పడిపోయింది. ఇంట్రాడేలో 246 పాయింట్లు లాభపడిన సూచీ.. మధ్యాహ్నం సమయంలో అమ్మకాలను ఎదుర్కొంది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 7.80 పాయింట్లు పెరిగి 22,552 వద్ద ముగిసింది. ఈ సూచీ ఇంట్రాడేలో 89 పాయింట్లు రాణించింది. సెన్సెక్స్-30లో జొమాటో, ఇండస్ఇండ్ బ్యాంక్, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టైటాన్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్, టెక్ మహీంద్రా సూచీలు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. మరోవైపు రిలయన్స్ ఇండిస్టీస్, నెస్లే ఇండియా, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, ఆల్ట్రాటెక్ సిమెంట్, కోటక్ మహీంద్రా బ్యాంక్ తదితర స్టాక్స్ అధిక నష్టాలను చవి చూశాయి. గురువారం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ. 2,377.32 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు.

# టొయోటా హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌లో ప్రధాన ఆకర్షణలు

టొయోటా కిర్లోస్కర్ మోటార్ నేడు భారతదేశంలో కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఒడిదుడుకుల రోడ్లు మరియు రోజువారీ నగర వినియోగానికి, ఆఫ్-రోడింగ్ అడ్వెంచర్ డ్రైవ్‌లకు బాగా సరిపోయే అద్భుతమైన జీవనశైలి యుటిలిటీ వాహనాన్ని కోరుకునే కస్టమర్ల కోరికలను తీర్చడానికి. అభివృద్ధి చెందుతున్న కస్టమర్ అంచనాలను కొనసాగించడానికి రూపొందించ బడినది. కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్ దాని సంప్రదాయ దృఢత్వం, శక్తి మరియు పనితీరును నిలుపుకుంటూ దూకుడు మరియు అధునాతనమైన ఆల్-బ్లాక్ థీమ్‌ను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. హైలక్స్ బ్లాక్ ఎడిషన్ యొక్క హృదయంలో 2.8ూ ఫోర్-సిలిండర్ టర్బో-డీజిల్ ఇంజిన్ ఉంది. ఇది 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ (500 చీఎ టార్క్) తో అందుబాటులో ఉంది. ఇది 4 ఀ 4 డ్రైవ్‌ట్రెయిన్. టొయోటా యొక్క ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్, అధునాతన భద్రతా లక్షణాలు మరియు అత్యుత్తమ-తరగతి సౌకర్యం హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను దాని విభాగంలో ప్రత్యేకంగా నిలిపాయి. హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌లో భద్రతకు అమిత ప్రాధాన్యత ఉంది. ఇందులో 7 ూ=ూ ఎయిర్‌బ్యాగ్‌లు, వెహికల్ స్టెబిలిటీ కంట్రోల్, ట్రాక్షన్ కంట్రోల్, ఎలక్ట్రానిక్ డిఫరెన్షియల్ లాక్ మరియు అత్యుత్తమ నిర్వహణ మరియు నియంత్రణ కోసం ఆటోమేటిక్ లిమిటెడ్ స్లిప్ డిఫరెన్షియల్ ఉన్నాయి. అదనంగా, హిల్ అసిస్ట్ కంట్రోల్ మరియు డౌన్‌హిల్ అసిస్ట్ కంట్రోల్ వంపులు మరియు కఠినమైన భూభాగాలపై మెరుగైన భద్రతను అందిస్తాయి. ఫ్రంట్




పార్కింగ్ సెన్సార్లు ఇరుకైన ప్రదేశాలలో సౌలభ్యాన్ని జోడిస్తాయి, నమ్మకంగా మరియు సురక్షితమైన డ్రైవ్‌ను నిర్ధారిస్తాయి. ఈ ఆవిష్కరణ గురించి టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ.. " టొయోటా వద్ద ఎప్పటికప్పుడు మెరుగైన కార్లను అందించాలనే మా నిబద్ధత మా కస్టమర్ల వైవిధ్యమైన చలనశీలత అవసరాలు మరియు ప్రాధాన్యతలను లోతుగా అర్థం చేసుకోవడంలో ముందుంటుంది. టొయోటా హైలక్స్ చాలా కాలంగా మన్నిక మరియు పనితీరుకు చిహ్నంగా ఉంది హైలక్స్ బ్లాక్ ఎడిషన్ పరిచయంతో, మేము ఈ వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నాము" అని అన్నారు


# ఏపీలో ప్రీమియర్ ఎనర్జీస్ ప్లాంట్

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ప్రీమియర్ ఎనర్జీస్.. ఆంధ్రప్రదేశ్‌కు తన కార్యకలాపాలు విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా ఏపీలోని నెల్లూరు జిల్లా నాయుడుపేట వద్ద 4 గిగావాట్ల సామర్థ్యం గల సోలార్ ఫొటోవోల్టాయిక్ (పీవీ) సెల్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ చిరంజీవ్ సలూజా వెల్లడించారు. రూ.1,700 కోట్ల పెట్టుబడితో 169 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఈ ప్లాంట్ 2026 జూన్ నాటికి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా 1,200 మందికి ఉపాధి లభిస్తుందని సలూజా చెప్పారు. దేశవ్యాప్తంగా కార్యకలాపాలు విస్తరించాలన్న వ్యూహంతో పాటు నిర్వహణా వ్యయాలు తగ్గించుకోవటం, నౌకాశ్రయానికి చేరువగా ఉండాలన్న ఉద్దేశంతో ఏపీలో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. కంపెనీ ఇప్పటికే హైదరాబాద్, రావిర్యాల ఎలక్ట్రానిక్ సిటీలో 2 గిగావాట్ సెల్, 4గిగావాట్ మాడ్యుల్ స్థాపిత సామర్థ్యం గల ప్లాంట్లను నిర్వహిస్తోంది. తెలంగాణలో 4 గిగావాట్ల సోలార్ మాడ్యుల్ ప్లాంట్: కార్యకలాపాల విస్తరణలో భాగంగా గత ఏడాది తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా సీతారాంపూర్ వద్ద 75 ఎకరాల విస్తీర్ణంలో రూ.3,000 కోట్ల పెట్టుబడితో 4 గిగావాట్ల సోలార్ మాడ్యుల్, 4 గిగావాట్ల సోలార్ సెల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చిరంజీవ్ సలూజా తెలిపారు. అయితే భారత ప్రభుత్వ మేకిన్ ఇండియా విజన్‌కు అనుగుణంగా ఉండటంతో పాటు భౌగోళికంగా కార్యకలాపాలు విస్తరించాలన్న ఉద్దేశంతో తెలంగాణలో ఏర్పాటు చేయతలపెట్టిన 4 గిగావాట్ల సెల్ ప్లాంట్‌ను ఏపీలో నెలకొల్పాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కాగా ఇప్పటికే సీతారాంపూర్‌లో ఏర్పాటు చేస్తున్న 4 గిగావాట్ల సోలార్ మాడ్యుల్ ప్లాంట్ పనులు చురుగ్గా సాగుతున్నాయని, ఇది ఈ ఏడాది డిసెంబరు నాటికల్లా అందుబాటులోకి రానుందని వెల్లడించారు. మరోవైపు మహేశ్వరం వద్ద



రూ.800 కోట్లతో నెలకొల్పుతున్న 1 గిగావాట్ సెల్, 1 గిగావాట్ మాడ్యుల్ ప్లాంట్ జూన్ నాటికల్లా పూర్తి కానుందని తెలిపారు. ఈ ప్లాంట్ల ద్వారా 1,500 మందికి ఉద్యోగాలు రానున్నాయని సలూజా వెల్లడించారు.

అగ్నిధార



## నవ్వు తెప్పించేలా 'కిస్ కిస్ కిస్సిక్' ట్రైలర్

'పుష్ప 2'లో ఐటమ్ సాంగ్ ఉంది కదా! ఇప్పుడు ఆ లిరిక్స్ తోనే తెలుగులో ఓ సినిమా రిలీజ్ కాబోతుంది. 'కిస్ కిస్ కిస్సిక్' టైటిల్ తో ఉన్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ మార్చి 21న థియేటర్లలోకి తీసుకొస్తున్నారు. మార్చి 1న హిందీలో 'పింటూ కీ పప్పీ' పేరుతో సినిమా రిలీజైంది. ఇప్పుడు దాన్ని పేరు మార్చి, దక్షిణాది భాషల్ల విడుదల చేస్తున్నారు. తాజాగా ట్రైలర్ రిలీజ్ చేయగా ఫన్నీగా ఉంది. హీరో ఎవరికి ముద్దుపెడితే.. ఆ అమ్మాయిలకు మరొకరితో వెంటనే పెళ్లి అయిపోయింది. ఈ క్రమంలోనే హీరో.. తన ముద్దు పవర్ వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. చివరకు ఏమైందనేదే స్టోరీలా అనిపిస్తుంది. ప్రముఖ కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య ఇందులో అతిథి పాత్రలో నటించాడు.



## రేఖా చిత్రం అంత గొప్పగా ఉందా

మొన్న జనవరి నెలలో విడుదలైన మలయాళం మూవీ రేఖా చిత్రం సంచలన విజయం సాధించింది. సంక్రాంతి పోటీ ఉన్నప్పటికీ ఒరిజినల్ వెర్షన్ కు హైదరాబాద్ లో కాసిన్ని స్క్రీన్లు ఇస్తే రోజుల తరబడి హౌస్ ఫుల్స్ పడ్డాయి. కేవలం పది కోట్ల బడ్జెట్ లోపే తీస్తే యాభై కోట్లకు పైగా వసూలు చేసి సెన్సేషన్ అయ్యింది. తెలుగు డబ్బింగ్ కోసం ప్రేక్షకులు ఎదురు చూశారు. థియేట్రికల్ గా జరక్కపోయినా ఓటిటిలో ఆ ముచ్చట తీరింది. రాజేంద్రన్ (సిద్ధికి) అనే ధనవంతుడు ఒక అడవిలోకి వెళ్లి ఫేస్ బుక్ లైవ్ లో ఆత్మహత్య చేసుకుంటాడు. స్నేహితులతో కలిసి కొన్ని సంవత్సరాల క్రితం ఒక అమ్మాయిని హత్య చేసి పూడ్చి పెట్టడమే కారణంగా చెబుతాడు. ఈ కేసు ఇన్వెస్టిగేట్ చేయడానికి పూనుకుంటాడు ఎస్ఐ వివేక్ (అసిఫ్ అలీ). దొరికిన వివరాల ప్రకారం తవ్వి చూడగా 1985లో కనిపించకుండా పోయిన రేఖా (అనస్వర రాజన్) మృతదేహమని తేలుతుంది. జూనియర్ ఆర్టిస్ట్, మమ్ముట్టి వీరాభిమానిగా ఇండస్ట్రీకి వచ్చిన రేఖ అసలెందుకు హత్యకు గురయ్యింది, దాని వెనుక దిగ్భ్రాంతి కలిగించే హంతకులు ఎవరనేది అసలు స్టోరీ. దర్శకుడు జోఫిన్ టి చాకో తీసుకున్న పాయింట్ రెగ్యులర్ క్రైమే అయినప్పటికీ దానికి మమ్ముట్టి పాత సినిమా షూటింగ్ నేపథ్యాన్ని జోడించడం రేఖా చిత్రంకి ఫ్రెష్ నెస్ తీసుకొచ్చింది. మల్లువుడ్ సినిమాల్లో సాధారణంగా చూసే ల్యాగ్ ఇందులోనూ కనిపిస్తుంది. కాకపోతే అసలు విలన్ ఎవరనేది ఊహించకుండా, సరైన సమయంలో ట్విస్టులను విప్పుకుంటూ వెళ్లిన విధానం బాగుంటుంది.



## ఛావా వీరుడికి టాలీవుడ్ స్వాగతం


హిందీ వెర్షన్ రిలీజైన మూడు వారాలకు డబ్బింగ్ విడుదల, అందులోనూ పైరసీ బారిన పడిన ముప్పు దీనికీ తప్పకపోవడం లాంటి కారణాలు ఛావా తెలుగు మీద ప్రభావం చూపిస్తాయేమోననే అనుమానాలు బద్దలయ్యాయి. ట్రేడ్ నుంచి అందుతున్న రిపోర్ట్ ప్రకారం మొదటి రోజే 2 కోట్ల 90 లక్షల దాకా వసూలైనట్టు సమాచారం. ఇది ఒక బాలీవుడ్ డబ్బింగ్ కు పెద్ద నెంబరే. ఎందుకంటే గతంలో షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ లాంటి అగ్ర హీరోల అనువాదాలే పెద్ద ఫిగర్లు నమోదు చేయలేకపోయాయి. అలాంటిది ఇమేజ్ లేని విక్కీ కౌశల్ ఇంత సాధించాడంటే అది ఖచ్చితంగా శంభాజీ మహారాజ్ పుణ్యమే.ఇక్కడ గమనించాల్సిన విషయం మరొకటి ఉంది. ముందు అనుకున్నట్టు సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు రీ రిలీజ్ ప్రభావం ఛావా మీద పడింది. యూత్, ఫ్యామిలీస్, మహేష్ వెంకీ అభిమానులు ఆ సినిమా ఆడుతున్న థియేటర్లకు పోటెత్తడం ఛావా వసూళ్లను తగ్గించింది. లేదంటే ఇంకో యాభై లక్షల నుంచి కోటి దాకా అదనంగా వచ్చేదని పంపిణి చేస్తున్న గీతా ఆర్ట్స్ వర్గాల నుంచి వినిపిస్తున్న గుసగుస. నిన్న సాయంత్రం నుంచి ఛావా పికప్ బాగుందని, ప్రధాన కేంద్రాల సెకండ్ షోలు దాదాపు ఫుల్స్ పడ్డాయని అంటున్నారు. బిసి సెంటర్స్ లో కొంత నెమ్మదిగా ఉన్నప్పటికీ వారాంతానికి సెట్ అయిపోవచ్చు. ఇదే ఊపు కనక కొనసాగితే ఛావా సూపర్ హిట్ ఖాతాలో చేరిపోతుంది. ఎంత మొత్తానికి డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారనే లెక్కలు ఇంకా బయటికి రాలేదు. హైదరాబాద్ లాంటి చోట్ల హిందీ వెర్షన్ ఇంకా కొనసాగిస్తున్న నేపథ్యంలో తెలుగుకు స్క్రీన్లు పెంచాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు.

## ఆ స్టార్ హీరోపై సంచలన వ్యాఖ్యలు

సినిమా ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ కొన్ని సినిమాలతోనే విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంటున్నారు. ఒక్క సినిమా క్లిక్ అయితే చాలు తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా మారిపోతున్నారు కొందరు భామలు. కానీ మరికొంతమంది మాత్రం అలా కాదు. తక్కువ సినిమాలే చేసి ఆ ఆతరువాత కనిపించకుండా మాయం అవుతున్నారు. ఇప్పటికే తెలుగులో చాలా మంది హీరోయిన్స్ తక్కువ సినిమాలతోనే మంచి గుర్తింపు తెచ్చుకొని ఆతర్వాత టాలీవుడ్ కు దూరం అయ్యారు. అలాంటి వారిలో పైన కనిపిస్తున్న హీరోయిన్ ఒకరు. హీరోయిన్ గా సక్సెస్ అయిన ఆమె నిజజీవితంలో మాత్రం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది. ఏకంగా ఓ స్టార్ హీరో సుపారీ ఇచ్చి ఆమెపై లైంగిక దాడి చేయించాడు. తెలుగులో నాలుగు సినిమాలే చేసిన ఆమె ఎవరో తెలుసా.? పైన కనిపిస్తున్న హీరోయిన్ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఉన్నాయి. హీరోయిన్ గా ఎంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆతర్వాత టాలీవుడ్ లో నాలుగు సినిమాలు చేసింది. ఆతర్వాత కన్నడ ఇండస్ట్రీకి వెళ్లి అక్కడ వరుస సినిమాలు చేసింది. ఆమె ఎవరో కాదు అందాల భామ భావన. ఈ అమ్మడు తెలుగులో గోపీచంద్ హీరోగా నటించిన ఒంటరి సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆతర్వాత నితిన్ హీరో, శ్రీకాంత్ మహాత్మ, రవితేజ నిప్పు సినిమాల్లో నటించింది. ఆతర్వాత కన్నడ ఇండస్ట్రీకి వెళ్ళిపోయింది. అక్కడ వరుసగా సినిమాలు చేసి గుర్తింపు తెచ్చుకుంది. అయితే మలయాళ స్టార్ హీరో దిలీప్ కుమార్ భావనను కిడ్నప్ చేయించి ఆమె పై గ్యాంగ్ రేప్ చేయించాడు. ఆ దిలీప్ కుమార్ ఎవరో కాదు మంజు వారియర్ మాజీ భర్త. దిలీప్ మంజువారియర్ విడిపోవడానికి భావన కారణం అని ఆయన పగ పెంచుకొని ఆమె పై లైంగిక దాడి చేయించాడు. దిలీప్, కావ్య మాధవన్, భావన కలిసి ఓసారి యూఎస్ టూర్ కు వెళ్లారు అక్కడ దిలీప్, కావ్య మాధవన్ రిలేషన్ లో ఉన్నారని భావనకు తెలిసింది. ఆతర్వాత మంజుకు కూడా దిలీప్ పై అనుమానం వచ్చింది. దాంతో మంజు భావనను పిలిచి క్లారిటీ తీసుకుంది ఆతర్వాత ఆమె దిలీప్ కు విడాకులు ఇచ్చేసింది. విడాకుల తర్వాత దిలీప్, కావ్య మాధవన్ పెళ్లి చేసుకున్నారు. అయితే మంజు వారియర్ తో విడిపోవడానికి భావన కారణమని కోపంతో భావన పై లైంగిక దాడి చేయించాడు దిలీప్. ఈ కేసులో దిలీప్ మూడు నెలలు జైల్లోనూ ఉన్నాడు. ప్రస్తుతం అతను బెయిల్ పై బయటకు వచ్చాడు. ఇప్పటికీ



## నాని విసిరింది చాలా పెద్ద ఛాలెంజ్



నిన్న జరిగిన కోర్ట్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో నిర్మాతగా నాని తన సినిమా మీద చూపించిన నమ్మకం ఇండస్ట్రీలోనే కాదు ప్రేక్షకుల్లోనూ హాట్ టాపిక్ గా మారింది. కోర్ట్ ఖచ్చితంగా మీకు నచ్చుతుందని, ఒకవేళ అలా అనిపించకపోతే ఇంకో రెండు నెలల్లో వచ్చే తన హిట్ 3 ది థర్డ్ కేస్ చూడొద్దంటూ పబ్లిక్ స్టేజి మీద చెప్పడం అనూహ్య పరిణామం. గతంలో హీరోలు ఇలాంటి సవాళ్లు విసిరారు కానీ వాళ్లంతా వైరల్ కావాలనే ఉద్దేశంతో, హైప్ కోసమే అన్నారు తప్పించి నాని రేంజ్ స్టార్ ఇంత ఓపెన్ గా స్టేట్ మెంట్ ఇవ్వడం అరుదు. అందులోనూ ప్రత్యేకంగా హైప్ పెంచాలనే ప్రయత్నాలకు నాని సహజంగా దూరంగా ఉంటాడు. ఈ లెక్కన కోర్ట్ కంటెంట్ మాములుగా ఉండబోవడం లేదనేది అర్థమవుతోంది. బాలీవుడ్ లాగా తెలుగులో కోర్ట్ డ్రామాలు అంతగా ఆడిన దాఖలాలు తక్కువ. ముప్పై సంవత్సరాల క్రితం హిందీలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన దామిని ఇక్కడ ఊర్మిళగా రీమేక్ చేస్తే సూపర్ ఫ్లాప్ అయ్యింది. వకీల్ సాబ్ పవన్ కళ్యాణ్ కాకుండా వేరే హీరో చేసి ఉంటే ఇంత ఫలితం దక్కేది కాదనేది ఓపెన్ సీక్రెట్. జాలీ ఎల్ఎల్బిని సప్తగిరితో తీస్తే ఆడలేదు. జాలీ ఎల్ఎల్బి 2ని పలుమార్లు వెంకటేష్ చేద్దామనుకుని డ్రాప్ అయ్యారు. రుస్తుం, ముల్క్, సెక్షన్ 375 లాంటివి డబ్బింగ్ కు పరిమితమయ్యాయి తప్పించి రీమేక్ సాహసాలు చేయలేదు. మరి కోర్ట్ లో అన్ని వర్గాలను మెప్పించేలా ఏముంటుందనే ప్రశ్నకు సమాధానం మూడు నిమిషాల ట్రైలర్ లో చెప్పేశారు కానీ అసలు కంటెంట్ వేరే లెవెల్ లో షాకిచ్చే స్థాయిలో ఉంటుందని ఇన్ సైడ్ టాక్. ఆ నమ్మకంతోనే నాని అంత పబ్లిక్ గా బాలేదనిపిస్తే హిట్ 3 చూడొద్దని పిలుపు ఇవ్వడుగా. మార్చి 14 విడుదల కాబోతున్న కోర్ట్ మంచి టైంలో వస్తోంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com